Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 171 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం14-07-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్లు పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

## ఎఫ్ బిఐ అదుపుతో 8 మంది ఖలిస్తానీ టెర్రరిస్ట్‌లు



శాన్ జోక్విన్ కౌంటీలో ఒక ముఠా కిడ్నాప్‌కు సంబంధించిన కేసులో అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్విస్టిగేషన్ (ఎఫ్ బిఐ) 8 మంది ఖలిస్తానీ టెర్రరిస్ట్ లను అరెస్ట్ చేసింది. వారిలో భారతదేశానికి చెందిననేషనల్ ఇన్విస్టిగేషన్ ఏజెన్సీ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ గా ప్రకటించిన పంజాబ్‌కు చెందిన గ్యాంగ్ స్టర్ పవిట్టర్ సింగ్ బటాలా కూడ్ ఉన్నారు. నిషేధిత టెర్రరిస్ట్ సంస్థ బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ తో సంబంధం ఉన్న వ్యక్తి పవిట్టర్ సింగ్ బటాలా. పలు టెర్రరిస్ట్ కార్యకలాపాలలో పాల్గొన్నందుకు అతడిని భారతదేశంలో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నారు. శాన్ జోక్విన్ కౌంటీలో కిడ్నాప్, హింసాత్మక చర్యలతో వేధించిన కేసులో ఎఫ్ బిఐ శుక్రవారం నాడు అమెరికాలోని పలు ప్రాంతాలలో దాదాపు 8 మందిని అరెస్ట్ చేసినట్లు షెరీఫ్ కార్యాలయం తెలిపింది. 2025 జూలై 11నముఠా సంబంధిత కిడ్నాప్, చిత్రహింసల దర్యాప్తులో భాగంగా శాన్ జోక్విన్ కౌంటీ అంతటా, ఐదు దర్యాప్తు సంస్థలు సమన్వయంతోవారెంట్ లను అమలు చేశాయి. ఆ సంస్థలలో మిగితా 2లో

## నేను మామూలు ఆడబిడ్డను కాదు.. అగ్గిరవ్వను: ఎంఎల్‌సి కల్వకుంట్ల



%ఆడబిడ్డలను ఎంతగానో గౌరవించే తెలంగాణలో చట్టసభలో సభ్యుడిగా ఉన్న వ్యక్తి హేయమైన వ్యాఖ్యలు చేయడం దారుణమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి, డిజిపి కార్యాలయంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఐజీ రమణ కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ, చైర్మన్‌కు ఉన్న విచక్షణ అధికారాలను ఉపయోగించి తీన్మార్ మల్లన్న సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలను శాసన మిగితా 2లో

## నేటి నుంచి రేషన్ కార్డుల పంపిణీ



హైదరాబాద్ : పేదలకు ఆహార భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులను నిరంతరం అం దించే ప్రక్రియ ద్వారా ఎప్పటికప్పుడు కొత్త రేషన్ కార్డుల మం జూరుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో జరిగే బహిరంగ సభలో శ్రీకారం చుట్టనున్నారు. పౌర సరఫరాల మంత్రి ఉత్త మ్ కుమార్‌రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3,58,187 కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. దీంతో అదనంగా 15,53,074 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనున్నది. మొదటి దశలో సిఎం రేవంత్ రెడ్డి 2,03,156 కొత్త కార్డులు మంజూరు కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లాలో ప్రారంభించిన విషయం తెలిసిందే. తుంగతుర్తి సభలో కొత్త రేషన్ కార్డుల జారీతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 89,95,282 నుంచి 95,56,625 కు చేరుకుంటుంది. లబ్ధిదారుల సంఖ్య 2,81,47,565 మంది నుంచి 3,09,30,911 మంది వరకు పెరుగుతుంది



## లష్కర్‌లో సంబురం.. ఘనంగా ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర

హైదరాబాద్ : భాగ్యనగరం ఆదివారం బోనమెత్తింది. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళికి పభుత్వం తరపున మంత్రి పొన్నం ప్రభాకర్ తొలి పూజలు చేశారు. తెల్లవారజాము నాలుగు గంటలకు తన సతీమణితో కలిసి అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అర్ధరాత్రి దాటిన తర్వాత క్యూ లైన్‌లో నిలబడిన భక్తులు బోనాలు సమర్పించడం ప్రారంభించారు. అలాగే ఒడి బియ్యాన్ని సమర్పించారు. ఉజ్జయిని ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ఆవరణలో సుమారు రెండు కిలోమీటర్ల వరకూ కోలాహలం నెలకొంది.

### నగరం సుభిక్షంగా ఉండాలి

లష్కర్ బోనాల జాతరలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఉజ్జయిని ఆలయంలో బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్టాడుతూ.. హైదరాబాద్ నగరం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరినట్లు చెప్పారు. అమ్మవారి మిగితా 2లో



## సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కెసిఆర్ విజన్‌కు సాక్ష్యం:కెటిఆర్

హైదరాబాద్ : సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కెసిఆర్ విజన్‌కు మరో జీవన సాక్ష్యం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మోటార్లు ఆన్ అవడంతో ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరం వ్యవసాయ భూమికి సాగునీరు అందుతుందని తెలిపారు. మరో అద్భుతం యాదాద్రి థర్మల్ ప్లాంట్ అని, దామరచర్ల అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్‌లోని యూనిట్ వన్ 72 గంటల కోడ్‌ను విజయవంతంగా పూర్తి చేసిందని చెప్పారు. పరిపాలన అంటే కేవలం శంకుస్థాపనలు చేయడం మాత్రమే కాదని.. అభివృద్ధి, ప్రగతి అంటే రాజకీయ హంగులు ఆర్భాటాలు ఏమాత్రం కాదని అన్నారు. నిజమైన నాయకుడు ఒక తరం లేదా ఒక ఎన్నిక గురించి మాత్రమే ఆలోచించరు అని, తరతరాలపాటు రాష్ట్రానికి ప్రయోజనాలు కలిగించే ప్రణాళికలే నిజమైన నాయకుడి నిజంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాంటి నాయకుడు కెసిఆర్ దూరదృష్టి ఫలితంగా రెండు అద్భుత ఫలితాలను ఇప్పుడు తెలంగాణ సాధించిందని తెలిపారు. తమ నాయకుడు కెసిఆర్ పాలన, విజన్ మా అందరికీ గర్వకారణమని కెటిఆర్ పేర్కొన్నారు.

## ఎంఎల్‌సి కవిత, ఆమె కుటుంబం నాపై హత్యాయత్నానికి తెగబడింది



ఎంఎల్‌సి కవిత, ఆమె కుటుంబం తనపై హత్యాయత్నానికి తెగబడిందని ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న ఆరోపించారు. ఇలాంటి చర్యలతో బిసి ఉద్యమం ఆగిపోతుందనుకుంటే అది భ్రమే అని చెప్పారు. ఉనికి కోసం అయితే కెసిఆర్‌ను అడగాలని సూచించారు. కెసిఆర్, కెటిఆర్‌పై ఉన్న ఫ్రస్ట్రేషన్ తమపై చూపిస్తామంటే కుదరదని చెప్పారు. మేడిపల్లిలోని తన కార్యాలయంపై తన కార్యాలయంపై జాగృతి కార్యకర్తల దాడిపై ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎంఎల్‌సి కవిత అనుచరుల దాడిలో తన చేతికి గాయమైందని. తన గన్‌మెన్ నుంచి తుపాకీ లాక్కుని కాల్పులు జరిపేందుకు యత్నించారని చెప్పారు. ఈ తరహా దాడులు చేసినంత మాత్రాన బిసిలు, అణగారిన వర్గాలను అధికారంలోకి తీసుకొచ్చేందుకు మిగితా 2లో

## బీహార్ లో బంగ్లాదేశీయులకూ ఓటుహక్కు



అసెంబ్లీ ఎన్నికల సంసిద్ధత కోసం బీహార్ లో ఎలక్షన్ కమిషన్ (ఈసీ) చేపట్టిన ఓటర్ జాబితా సవరణ సర్వేలో పలు షాకింగ్ విషయాలు బయటపడుతున్నాయి. బీహార్ లో అక్రమంగా నివాసం ఉంటున్న పలువురు బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ పౌరులు కూడా ఓటు హక్కు పొందారని తేలింది. ఓటర్ జాబితాలో వారి పేర్లు ఉన్నాయని ఈసీ అధికారులు చెబుతున్నారు. ఆగస్టు 1 నుంచి ఇలాంటి అనర్హుల పేర్లను ఓటర్ జాబితాలో నుంచి తొలగిస్తామని పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ మిగితా 2లో



## తృటిలో పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్న మాజీ సిఎం

మండి (హెచ్‌పి): హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జైరాం ఠాకూర్ కు తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా కొండచరియలు విరిగిపడి.. మాజీ సిఎం కారును ఢీకొట్టాయి. అయితే, ఆయన సురక్షితంగా బయట పడటంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. కొడచరియలు వాహనాన్ని ఢీకొనడానికి కొద్ది క్షణాల ముందు ఆయన కిందకు దిగడంతో ప్రాణపాయం నుంచి బయటపడ్డారు. మండి జిల్లా సెరాజ్ ప్రాంతంలోని కర్సోగ్ నుండి తునాగ్‌కు ఠాకూర్ తిరిగి వస్తుండగా శంకర్ డెహ్రా సమీపంలో ఈ సంఘటన జరిగింది. ఆకస్మికంగా కొండచరియలు విరిగిపడటం ఆ ప్రాంతంలో ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. సంఘటన జరిగిన కొద్దిసేపటికే, ధార్వార్ థాచ్ ప్రాంతంలో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో పలు ఇండ్లు దెబ్బతిన్నాయి. రోడ్డు ధ్వంసం కావడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ క్రమంలో సంఘటనాస్థలానికి చేరుకున్న స్థానిక రెస్క్యూ, విపత్తు నిర్వహణ అధికార బృందాలు సహాయ చర్యలను చేపట్టాయి. అయితే, ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో సహాయ చర్యలకు అంతరాయం కలుగుతోంది.

# ఎంఎల్‌సి కవిత, ఆమె కుటుంబం నాపై హత్యాయత్నానికి తెగబడింది

తాము చేసే ప్రయత్నం ఇసుమంత కూడాతగ్గదు అని, మరింత రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్తామని వెల్లడించారు. ఇలాంటి వాటికి తాను భయపడను అని పేర్కొన్నారు. రాసి పెట్టుకోండి.. రానున్న మూడేళ్లలో మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కే బాధ్యత మాది అంటూ ఎంఎల్‌సి కవిత ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. బిసిల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై తాము పోరాడుతుంటే కవితకు ఎందుకు బాధ%%? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మా సలహాలను స్వీకరిస్తోందని, పొరపాట్లు జరిగితే సరిచేసుకుంటోందని తెలిపారు. ఇలాంటి దాడులతో మరింత దిగజారి ప్రజల్లో చులకన కావడం తప్ప ఇంకేమీ ఉండదన్నారు. సహచర ఎంఎల్‌సిపై దాడులకు ప్రేరేపించిన కవిత ఎంఎల్‌సి సభ్యత్వాన్ని రద్దు చేయాలని తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు.హైదరాబాదులోని క్యూ న్యూస్ కార్యాలయంపై తెలంగాణ జాగృతి సంస్థ కార్యకర్తలు దాడికి పాల్పడడం తెలిసిందే. దీనిపై తీన్మార్ మల్లన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత అనుచరుల దాడిలో తన చేతికి కూడా గాయమైందని వెల్లడించారు. తన గన్ మన్ నుంచి తుపాకీ లాక్కుని కాల్పులు జరిపేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఇటువంటి దాడులతో బీసీ ఉద్యమం ఆగిపోతుందనుకుంటే అది పొరపాటేనని అన్నారు. బీసీల సమస్యలపై తాము ప్రభుత్వంతో పోరాడుతుంటే కవితకు ఎందుకు భాధ అని మల్లన్న ప్రశ్నించారు. కుటుంబ సభ్యులు కేసీఆర్, కేటీఆర్ పై ఉన్న అసహనాన్ని కవిత తమపై ప్రదర్శిస్తామంటే ఊరుకోబోమని హెచ్చరించారు. ఇలాంటి దాడులకు పురిగొల్పిన కవిత ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అయినా, తాను ఇటువంటి దాడులకు భయపడేది లేదని, మూడేళ్లలో మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కడం ఖాయం అని హెచ్చరించారు. అంతకుముందు, ఓ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ... బీసీలతో మీకు కంచం పొత్తు ఉందా, మంచం పొత్తు ఉందా అంటూ కవితను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు జాగృతి కార్యకర్తలను తీవ్ర ఆగ్రహానికి గురిచేసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో వారు తీన్మార్ మల్లన్నకు చెందిన క్యూ న్యూస్ కార్యాలయంపై దాడికి దిగినట్టు సమాచారం.

## గ్యాస్ ట్రబుల్ సమస్యకు మీ ఇంట్లోనే పరిష్కారం..

# మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు..



గ్యాస్ ట్రబుల్ సమస్య సహజంగానే చాలా మందికి ఉంటుంది. గ్యాస్ రావడం అన్నది ఎవరికైనా సాధారణమే. కొందరికి నోట్లో నుంచి త్రేన్పుల రూపంలో గ్యాస్ బయటకు పోతుంది. కొందరికి వెనుక నుంచి గ్యాస్ వస్తుంది. అయితే రోజంతా గ్యాస్ వస్తూనే ఉంటే మాత్రం చాలా ఇబ్బంది అనిపిస్తుంది. ఏ పని చేయాలనిపించదు. గ్యాస్ ట్రబుల్ సమస్య వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. సరైన టైముకు భోజనం చేయకపోవడం, అతిగా తినడం, రాత్రి పూట ఆలస్యంగా తినడం, ఎక్కువ సేపు మేల్కొని ఉండడం, ఉదయం ఆలస్యంగా నిద్రలేవడం, గంటల తరబడి కూర్చుని పనిచేస్తూ ఉండడం, శీతల పానీయాలను అధికంగా సేవించడం, కారం, మసాలాలు ఉండే ఆహారాలను అధికంగా తినడం, పలు రకాల మందులను వాడడం వల్ల కూడా గ్యాస్ సమస్య వస్తుంది. అయితే గ్యాస్ సమస్య ఉంటే చాలా మంది మెడిసిన్లను వాడుతారు. కానీ వాటితో పనిలేదు. మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.

**అల్లం..** గ్యాస్ సమస్య ఉన్నవారికి అల్లం అద్భుతంగా పనిచేస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అల్లంలో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. ఇది పేగుల కండరాలను ప్రశాంత పరుస్తుంది. గ్యాస్ సులభంగా బయటకు వెళ్లేలా చేస్తుంది. చిన్న అల్లం ముక్కను భోజనం చేసిన అనంతరం తింటుండాలి. లేదా భోజనానికి ముందు 1 టీస్పూన్ మోతాదులో అల్లం రసం సేవించవచ్చు. భోజనం అనంతరం చిన్న అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇలా అల్లాన్ని తీసుకున్నా కూడా గ్యాస్ సమస్య తగ్గిపోతుంది. అలాగే భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను తింటున్నా కూడా ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. గ్యాస్ ఏర్పడదు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగు పడుతుంది. సోంపు గింజలను వేసి మరిగించిన నీళ్లను తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. గ్యాస్ సమస్యను తగ్గించడంలో సోంపు గింజలు అద్భుతంగా పనిచేస్తాయి.

**వాము..** వాములో శక్తివంతమైన కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఈ గింజల్లో థైమోల్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. భోజనం చేసిన అనంతరం ఒక టీస్పూన్ వాము గింజలను కాస్త నల్ల ఉప్పుతో కలిపి నేరుగా అలాగే తిని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీళ్లను తాగాలి. లేదా వాము గింజలను వేసి మరిగించిన నీళ్లను కూడా తాగవచ్చు. దీంతో సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అన్ని జీర్ణ సమస్యలను తగ్గించడంలో జీలకర్ర కూడా బాగానే పనిచేస్తుంది. జీలకర్రను కాస్త తీసుకుని పెనంపై వేయించి పొడిగా చేయాలి. దాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ మజ్జిగలో కలిపి తాగాలి. లేదా జీలకర్రను వేసి మరిగించిన నీళ్లను తాగుతున్నా కూడా గ్యాస్ సమస్య తగ్గిపోతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**ఇంగువ..** మనం వంటల్లో వాడే ఇంగువ గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. ఇందులో యాంటీ ఫ్లాటులెంట్ గుణాలు ఉంటాయి. ఇంగువను కొద్దిగా తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగాలి. లేదా మీరు చేసే కూరల్లో ఇంగువను వేస్తుండాలి. దీంతో గ్యాస్ రాకుండా అడ్డుకోవచ్చు. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో పుదీనా ఆకులు కూడా బాగానే పనిచేస్తాయి. పుదీనా ఆకుల రసాన్ని మజ్జిగలో కలిపి తాగుతుంటే గ్యాస్ తగ్గుతుంది. లేదా పుదీనా ఆకులను నేరుగా నమిలి తినవచ్చు. భోజనం చేసిన అనంతరం ఒక లవంగాన్ని నోట్లో వేసుకుని నమిలి తినాలి. ఇది కూడా ఆహారం జీర్ణం అయ్యేలా చేస్తుంది. గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. ఇలా సహజసిద్ధమైన చిట్కాలను పాటించి గ్యాస్ సమస్యను తగ్గించుకోవచ్చు. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా కూడా ఉంటుంది.

# కీళ్ల మార్పిడి తర్వాత మధుమేహంతో ఇన్ఫెక్షన్, రక్తం గడ్డకట్టే ముప్పు

### సర్జరీ తర్వాత జాయింట్ ఇన్ఫెక్షన్

### జీవన నాణ్యతపై ప్రతికూల ప్రభావం





**న్యూఢిల్లీ:** మధుమేహం వల్ల కీళ్ల నొప్పులు రావచ్చు. ఫలితంగా మోకాళ్లు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంటుంది. మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్స తర్వాత ఈ మధుమేహం వల్ల ఇన్ఫెక్షన్లు, రక్తం గడ్డ కట్టే ముప్పు పెరుగుతుంది. న్యూఢిల్లీలోని వర్ధమాన్ వైద్య కళాశాల, సఫ్దర్‌జంగ్ హాస్పిటల్ పరిశోధకులు నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి.

మధుమేహ బాధితుల్లో సగం మందికిపైగా కీళ్ల నొప్పులతో బాధపడుతూ ఉంటారు. వీరికి భవిష్యత్తులో తుంటి లేదా మోకాలు కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స అవసరమవుతుంది.

అడ్వాన్స్‌డ్ నీ ఆట్కొర్థైటిస్ రోగులకు సమర్థమైన శస్త్ర చికిత్సగా టోటల్ నీ ఆర్త్రోప్లాస్టీ (టీకేఏ)కి గుర్తింపు ఉంది. టీకేఏ తర్వాత జాయింట్ ఇన్ఫెక్షన్‌కు ప్రధాన కారణం మధుమేహమని ఈ అధ్యయనంలో తేలింది. టీకేఏ తర్వాత డీప్ వీన్ థ్రాంబోసిస్ (డీవీటీ) లేదా రక్తం గడ్డ కట్టడం మరొక ముప్పు అని వెల్లడైంది. దీనివల్ల అనారోగ్యం, మరణించే అవకాశం పెరుగుతుందని తెలిసింది. టీకేఏ తర్వాత ఫలితాలను మధుమేహం తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. సంక్లిష్టత పెరుగుతుంది.

శారీరక కార్యకలాపాలు, జీవన నాణ్యతలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇన్సులిన్‌తో చికిత్సను పొందే మధుమేహ రోగులు ఈ శస్త్ర చికిత్స సమయంలో, అంతకుముందు, తర్వాత 60 శాతం అధిక ప్రతికూల ప్రభావానికి గురవుతారని పరిశోధకులు చెప్పారు. టీకేఏ సమయంలో షుగర్ కంట్రోల్ లేకపోతే ఫలితాలు మరింత దయనీయంగా ఉంటాయన్నారు. టీకేఏ చేయించుకునే మధుమేహ రోగులకు పెరిప్రోస్థెటిక్ జాయింట్ ఇన్ఫెక్షన్ ముప్పు 43 శాతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. అదేవిధంగా, రక్తం గడ్డ కట్టే అవకాశం 45 శాతం అధికమని వెల్లడైందన్నారు. దవాఖానలలో తిరిగి చేరడం 28 శాతం పెరిగినట్లు చెప్పారు.

# కుక్క కరిస్తే జాగ్రత్త సుమా!



కుక్క కరిచిందంటే ఎంతో ఆందోళనగా ఉంటుంది. పిల్లలకు ఈ ప్రమాదం మరీ ఎక్కువగా పొంచి ఉంటుంది. కుక్క కాటుకు గురైనప్పుడు ఆందోళన చెందకూడదు. ఇన్ఫెక్షన్‌ను నివారించుకోవడానికి వీలైనంత త్వరగా వైద్య సహాయం పొందాలి. ఆలస్యం చేస్తే దీర్ఘకాలిక ప్రభావాలకు గురికావాల్సి వస్తుంది.

**ఏంచేయాలి?**

కుక్క కరిచిన వెంటనే దాన్నుంచి వీలైనంత దూరంగా ఉండాలి. మళ్లీ కరవకుండా జాగ్రత్త వహించాలి. ఆ తర్వాత కుక్కకు రేబిస్ వ్యాక్సిన్ వేశారో లేదో (పెంపుడు కుక్క అయితే) కనుక్కోవాలి. దాన్నిబట్టి చికిత్స ఆధారపడి ఉంటుంది.

**ఎలాంటి సమస్యలు?**

రోగ నిరోధక శక్తి బలహీనంగా ఉన్నవాళ్లు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు కుక్క కరిచిన తర్వాత మరిన్ని ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. ఇక కుక్క కాటు చర్మంపై లోతుగా ఉంటే నరాలు, కండరాలు, రక్త నాళాలు ధ్వంసమవుతాయి. మరీ పెద్ద కుక్కలైతే ఎముకల మీద కూడా ప్రభావం పడుతుంది. ఎలా ఉన్నా మరిన్ని సమస్యలు తలెత్తకుండా వైద్య సహాయం పొందడం మాత్రం తప్పనిసరి.

**కుక్క కాటుతో వచ్చే సమస్యలు..**

స్టెఫలోకోకస్, పాస్టురెల్లా, కాప్నోసైటోఫాగా లాంటి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ వస్తాయి.

నరాలు, కండరాలు దెబ్బతింటాయి.

కాళ్లు, పాదాలు, చేతుల ఎముకలు పగుళ్లిచ్చేఅవకాశం ఉంది.

కుక్కకు వ్యాక్సిన్లు వేయించకపోతే రేబిస్ ప్రమాదం ఉంటుంది.

కుక్క కాటు గీతలు శాశ్వతంగా ఉండిపోతాయి. కాకపోతే వైద్య చికిత్సతో అవి కనిపించడాన్ని తగ్గించుకోవచ్చు.

మరణాలు అరుదుగా ఉంటాయి. 10 ఏండ్ల లోపు పిల్లల్లో మరణాలకు ఆస్కారం ఉంది.

**ఇన్ఫెక్షన్ నివారణ ఎలా?**

కుక్క కాట్లు ప్రమాదకరమైన బ్యాక్టీరియాను శరీరంలోకి చొప్పిస్తాయి. తగిన చికిత్స తీసుకోకపోతే తీవ్ర ఇన్ఫెక్షన్లకు దారితీయొచ్చు. కొన్ని జాగ్రత్తలతో ఇన్ఫెక్షన్లను నివారించుకోవాలి.

కుక్క కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు, నీళ్లతో కడిగేయాలి.

పోవిడన్ అయోడిన్ లాంటి టాపికల్ యాంటిబయాటిక్స్‌ను గాయంపై పూయాలి.

గాయానికి కట్టు కట్టాలి. బ్యాండేజీలను రోజూ మారుస్తూ ఉండాలి.

కందిపోవడం, వాపు, నొప్పి పెరగడం లాంటి ఇన్ఫెక్షన్ సంకేతాలను గమనిస్తూ ఉండాలి. ఈ లక్షణాలు గుర్తిస్తే వైద్యుడిని సంప్రదించాలి. ఇవి కుక్క కరిచిన తర్వాత 24 గంటల నుంచి 14 రోజుల వరకు ఎప్పుడైనా బయటపడొచ్చు. లక్షణాలు తగ్గినప్పటికీ డాక్టర్లు సూచించిన యాంటిబయాటిక్స్‌ను పూర్తి కోర్సు (సాధారణంగా 1 2 వారాలు) వాడాలి.

## ఎఫ్ బిఐ అదుపుతో 8 మంది ఖలిస్తానీ టెర్రరిస్ట్‌లు

కౌంటీ షెరీఫ్ ఆఫీస్ ఏజెంట్ యూనిట్, స్టాక్టన్ పోలీసు డిపార్ట్ మెంట్ స్వాట్ టీమ్, మాంటెకా పోలీస్ డిపార్ట్‌మెంట్ స్వాట్ టీమ్, సాటనిస్టాన్ కౌంటీ షెరీఫ్ ఆఫీస్ టీమ్, ఎఫ్ బీఐ స్వాట్ టీమ్ ఉన్నాయి.బటాలా తో పాటు, అరెస్ట్ అయిన వారిలో దిల్ ప్రీత్ సింగ్, అమృత్ పాల్ సింగ్, అర్ష్ ప్రీత్ సింగ్, మన్ ప్రీత్ రంధావా, సరబ్ జిత్ సింగ్, గుర్తాజ్ సింగ్ , విశాల్ అనే వ్యక్తి అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.నిందితులలో కిడ్నాప్, హింస, అక్రమ నిర్బంధం, సాక్షులను బెదిరించడం, సెమీ ఆటోమేటిక్ తుపాకీతో దాడి, వంటి ఆరోపణలు ఉన్నాయి. వారిని శాన్ జోక్విన్ కౌంటీ జైలుకు పంపారు. వారివద్ద మెషిన్ గన్, రిజిస్టర్ చేయని లోడ్ చేసిన హ్యాండ్ గన్ దొరికాయి. తనిఖీలో ఆరు తుపాకులు, పూర్తిగా ఆటో మేటిక్ గ్లోక్ తో సహా వందలాది రౌండ్ల తూటాలు అధిక సామర్థ్యం గల మ్యాగజైన్లు, 15వేల అమెరికా డాలర్లు స్వాధీనం చేసుకున్నారు.

## లష్కర్‌లో సంబురం.. ఘనంగా ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర

కరుణకటాక్షంతో నగరం మరింత అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

**అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు**

లష్కర్ బోనాల జాతరలో ప్రముఖులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పిఎల్ శ్రీనివాస్, సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ తదితరులున్నారు. దేవదాయశాఖ, పోలీసు శాఖ సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాయి. ఆలయం లోపల ఇబ్బందులు తలెత్తకుండా దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య, కమిషనర్ ఐ. వెంకటరావు సౌకర్యాలు కల్పించారు. ప్రధానంగా తాగునీటి సౌకర్యం కల్పించారు. పోలీసు బందోబస్తును నార్త్ జోన్ డీసీపీ రష్మిక పెర్మల్ చర్యలు చేపట్టారు.

భక్తుల రద్దీని పరిగణలోకి తీసుకొని ఏర్పాట్లకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో సుమారు రెండు కిలోమీటర్ల వరకూ ట్రాఫిక్ ఆంక్షలు పెట్టారు.బోనాల పండుగ సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. ఉజ్జయిని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సిఎం రేవంత్‌కు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్‌ఎలు దానం నాగేందర్, ఘన స్వాగతం పలికారు. సిఎంతో పాటు మంత్రులు, ఎంఎల్‌ఎలు ఉజ్జయిని అమ్మవారికి ప్రత్యేక పూజల చేశారు. భాగ్యనగరంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. భక్తుల కోసం అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. 2500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 200 సిసి కెమెరాలతో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి జాతరను పర్యవేక్షిస్తున్నారు.

## బిసి మహిళా నేతలపై నిస్సిగ్గుగా దాడులు చేయిస్తున్నారు: జగన్

హౌస్ అరెస్ట్ చేయాల్సి వచ్చిందని, కేతిరెడ్డి పెద్దారెడ్డి విషయంలోనూ తమరు ఇలాగే చేయిస్తున్నారని మండిపడ్డారు. హైకోర్టు ఆదేశాలున్నా సొంతింటికి వెళ్లనీయడం లేదని, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ ఇంటిపైనా ప్లాన్ ప్రకారం దాడి చేయించారని, ప్రసన్న కుమార్ రెడ్డి ఎదురు కేసు పెట్టారని తెలియజేశారు. దాడి చేయించిన ఎమ్మెల్యేపై, అనుచరులపై ఎలాంటి చర్యలు లేవు అని విమర్శించారు. ఇది శాడిజం? పైశాచికత్వం కాదా? అని రాజకీయ కక్షలతో దుష్ట సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు.

## డొమెస్టిక్ ఫ్లైట్ అని ఎక్కితే.. ఏకంగా ఇంకో దేశంలో దించేశారు..

**కరాచీ:** పాకిస్థాన్‌కు చెందిన ఓ ఎయిర్‌లైన్స్ చేసిన ఘనకార్యం వల్ల స్వదేశంలో దిగాల్సిన ఓ వ్యక్తి ఏకంగా వేరే దేశంలో దిగాల్సిన పరిస్థితి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. పాకిస్థాన్‌కు చెందిన షాజహాన్ అనే వ్యక్తి లాహోర్ నుంచి కరాచీకి వెళ్లేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చాడు. సెక్యూరిటీ చెకింగ్ పూర్తి చేసుకొని కరాచీ వెళ్లే విమానం అనుకొని మరో విమానం ఎక్కేడు. సిబ్బందికి తన టికెట్ చూపించినప్పుడు కూడా వాళ్లు తప్పును గమించలేదు. విమానం టేకాఫ్ అయిన ఎంతసేపటికీ కరాచీ రాకపోగంతో షాజహాన్ అనుమానం వచ్చి విమాన సిబ్బందిని ప్రశ్నించగా.. అసలు విషయం అప్పుడు బయటపడింది. కరాచీ వెళ్లే విమానం కాకుండా.. అతను సౌదీ వెళ్లే విమానంలో ఎక్కాడు. అయితే సిబ్బంది మాత్రం ప్రయాణికుడిదే తప్పు అని దబాయించారు. కనీసం తిరిగి కరాచీ చేర్చమంటే.. దానికి మూడు రోజుల సమయం పడుతుందని చెప్పారు. ఈ గందరగోళానికి కారణమైన సదరు ఎయిర్‌లైన్స్ మాత్రం ప్రయాణికుడు ఇంకో టికెట్ కొంటే కానీ.. అతన్ని కరాచీకి పంపించమని చెప్పింది. ఇక ప్రయాణికుడి వద్ద పాస్‌పోర్ట్ లేకపోవడంతో జెడ్డా ఎయిర్‌పోర్టులో అతన్ని అధికారులు అదుపులోకి తీసుకొని కాసేపు విచారించారు. పరిస్థితిని అర్థం చేసుకొని అతన్ని లాహోర్‌కు తిరిగి పంపించారు. ఈ విషయంపై పాకిస్థాన్ ఎయిర్‌పోర్టు అథారిటీ నుంచి పౌర విమానయాన శాఖకు లేఖ పంపించింది. దీంతో సదరు ఎయిర్‌లైన్స్‌కు భారీ జరిమానా విధించారు. లాహోర్ విమానాశ్రయంల మరమ్మత్తులు జరుగుతున్న క్రమంలో డొమెస్టిక్ టెర్మినల్‌నే అంతర్జాతీయ విమానాలను ఉంచడం వల్ల ఈ తప్పిదం జరిగింది.

## నేను మామూలు ఆడబిడ్డను కాదు.. అగ్గిరవ్వను: ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత

మండలి ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని కోరారు.తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతోన్న రోజుల్లోనూ పోలీసులు, నాయకుల గన్ మెన్లు ఏ ఒక్క రోజు కాల్పులు జరిపిన దాఖలాలు లేవని అన్నారు. తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపేందుకు జాగృతి కార్యకర్తలు ఆయన కార్యాలయానికి వెళ్లారని తెలిపారు. వాళ్లు దాడి చేస్తేనే తమ వాళ్లు ప్రతిదాడి చేశారని.. ఇంతమాత్రానికే గన్ ఫైర్ చేస్తారా..? అని ప్రశ్నించారు. ఒక ఆడబిడ్డ ప్రశ్నిస్తే సహించలేకపోతున్నారా..? అని నిలదీశారు. తాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకోబోనని తేల్చిచెప్పారు. తాను మామూలు ఆడబిడ్డను కాదు.. అగ్గిరవ్వను అని హెచ్చరించారు.సిఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారని ఇద్దరు మహిళా జర్నలిస్టులను అరెస్టు చేశారని.. తనపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేసినా సిఎం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. తీన్మార్ మల్లన్నపై సిఎం చర్యలు తీసుకోకపోతే ఈ వ్యాఖ్యలు వెనుక ఆయన ఉన్నారని భావించాల్సి వస్తుందన్నారు. సిఎం,డిజిపి వెంటనే స్పందించి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఎంఎల్‌సినైనా తనపై చేసిన వ్యాఖ్యలనే పట్టించుకోకపోతే సాధారణ మహిళల పరిస్థితి ఏమిటన్నారు. తాను ఏడాదిన్నరగా బిసిల కోసం ఉద్యమిస్తున్నానని.. ఏ ఒక్కరోజు కూడా తాను తీన్మార్ మల్లన్నను ఒక్కమాట కూడా అనలేదని చెప్పారు. అలాంటప్పుడు తనపై అనుచిత వ్యాఖ్యలు చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు.తీన్మార్ మల్లన్న బిసి కాబట్టి ఏది పడితే అది మాట్లాడితే చెల్లుతుందని అనుకోవడం సరికాదన్నారు. తెలంగాణ జాగృతి కార్యకర్తల ఘటన వెనుక ప్రభుత్వ హస్తం ఉందని ఆరోపించారు. జాగృతి కార్యకర్తలపై తుపాకులతో కాల్పులు జరిపించింది తీన్మార్ మల్లన్ననా.. లేక ప్రభుత్వమా..? అనేది తెలియాలన్నారు. ఇంత పెద్ద ఘటనపై ఫిర్యాదు చేయడానికి వస్తే డిజిపి కార్యాలయానికి డిజిపి రాకపోవడం వెనుక ప్రభుత్వమే ఉందన్న అనుమానం కలుగుతుందన్నారు. తీన్మార్ మల్లన్న ఆదేశాలతోనే గన్‌మెన్ కాల్పులు జరిపారని.. గన్ మెన్లను వెంటనే డిస్మిస్ చేయాలని ఎంఎల్‌సి కవిత డమాండ్ చేశారు

## బీహార్ లో బంగ్లాదేశీయులకూ ఓటుహక్కు

చేపట్టిన ఈ సర్వేపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని, ఈసీ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించాయి. అనర్హుల పేరుతో ప్రతిపక్షాల ఓటు బ్యాంకును ఓటర్ జాబితా నుంచి తొలగించేందుకే ఈ సర్వే చేపట్టిందని ఆరోపించాయి. ఈ విషయంపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఈసీ చేపట్టిన సర్వే రాజ్యాంగబద్ధమేనని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు.. ఎన్నికల ముందు సర్వే చేయడంపై ఈసీని ప్రశ్నించింది.

సత్యమేవ జయతే



## సినిమా చిత్రీకరణలో ప్రమాదం..

## స్టంట్‌మ్యాన్ మృతి




సత్యమేవ జయతే -తమిళనాడుసినిమా చిత్రీకరణలో ప్రమాదం.. స్టంట్‌మ్యాన్ మృతితమిళనాడు చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. స్టంట్‌మ్యాన్ రాజు ఆదివారం ఉదయం మృతి చెందారు. నటుడు విశాల్ ఈ విషయాన్ని తన ఎక్స్ ద్వారా వెల్లడించారు. హీరో ఆర్య, డైరెక్టర్ పా. రంజిత్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా సెట్స్‌లో ఈ ప్రమాదం జరిగిందని విశాల్ తెలిపారు. కారుతో స్టంట్స్ చేస్తుండగా ప్రమాదవశాత్తూ రాజు మరణించినట్టు పేర్కొన్నారు. రాజు మృతి పట్ల విశాల్ సంతాపం తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తి సమాజానికి ఆదర్శం

## : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




సత్యమేవ జయతే-సంగారెడ్డి ఉపాధ్యాయ వృత్తి సమాజానికి ఆదర్శం అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు.. పీచేర్యాగడి జెడ్ పి హెచ్ ఎస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్ ఉద్యోగ విరమణ అభినందన సభను సంగారెడ్డి జే ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ నిర్వహించారు.. తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుకు ఉంటుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు... ఉద్యోగ విరమణ సందర్భంగా పట్లోళ్ల సురేష్ ను శాలువాతో సన్మానించారు... ఎమ్మెల్యే వెంట మాజీ సి డి సి చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి విజేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రామప్ప తదితరులు పాల్గొన్నారు..

## పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డిపై

## తిరగబడ్డ సొంత గ్రామ ప్రజలు




సత్యమేవ జయతే- పాలకుర్తిసొంత ఊరిలో ఇప్పటి వరకు రోడ్లు వేయించలేదు.. సమస్యలు చెప్పడానికి వెళ్తే పట్టించుకోవడం లేదంటూ యశస్విని రెడ్డిపై సొంత గ్రామ ప్రజలు ఆగ్రహం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సొంత గ్రామం చర్లపాలెంలో కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌లో టెంట్‌ను కూల్చేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులుతొర్రూరు మండల ఇంచార్జ్ రాఘవ రావును నిలదీసిన గ్రామ కాంగ్రెస్ నాయకులుఎమ్మెల్యే యశస్విని రెడ్డి సొంత గ్రామాన్ని పట్టించుకోదా అని ఇంచార్జ్ రాఘవ రావును నిలదీసిన గ్రామస్థులుస్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో టెంట్‌ను కూల్చేసి, ఎమ్మెల్యేపై నిరసన తెలిపిన స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలుసమాధానం చెప్పకుండా వెళ్ళిపోయిన మండల ఇంచార్జ్ రాఘవ రావు

### రేవంత్‌రెడ్డీ.. దమ్ముంటే అసెంబ్లీ పెట్టు..!!

### -మాజీ మంత్రి హరీష్ రావు

### మోటార్లు ఆన్ చేస్తే అన్ని రిజర్వాయర్లు

### నింపొచ్చు: మాజీ మంత్రి హరీశ్ రావు




సత్యమేవ జయతే -సిద్దిపేట్ మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయక సాగర్ నిండిపోతుంది.అలా అన్ని రిజర్వాయర్లు నింపొచ్చు. ఈసారి వర్షాలు పడతలేదు. దీంతో పత్తి చేనులు ఎండిపోయే పరిస్థితి ఉంది. రేవంత్‌రెడ్డి ఏమో మోటర్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నడు' అని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ.. దమ్ము, సత్తా ఉంటే అసెంబ్లీ పెట్టు. నువ్వేం చేసావో, మేమేం చేసామో ఎంతసేపైనా మాట్లాడుకుందాం. కానీ అసెంబ్లీ పెట్టే దమ్ముందా నీకు?' అని ధ్వజమెత్తారు. సిద్దిపేటలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను హరీశ్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మహారాష్ట్రలో వర్షాలు పడుతుంటే, గోదావరి నుంచి 8 లక్షల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయి.అంటే రోజుకు 80 టీఎంసీల నీళ్లు పోతున్నాయి. కళ్ల ముందు నీళ్లు పోతున్నా రేవంత్ రెడ్డి రైతులకు మాత్రం నీళ్లు ఇస్తలేదు. కేవలం స్విచ్ ఒత్తితే నీళ్లు వస్తాయి. నువ్వు ఇస్తావా, లేకపోతే మేము రైతులతో కలిసి స్విచ్ వేయాలా' అని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిపోయిందని కాంగ్రెస్ ప్రచారం చేస్తున్నదని, మేడిగడ్డ కూలితే బ్రిడ్జి పైన లారీలు, వాహనాలు ఎలా నడుస్తున్నాయని ప్రశ్నించారు. కేసీఆర్‌పైన, మాపైన కోసం ఉంటే కేసులు పెట్టుకో కానీ, రైతులు ఏంచేశారు? కాళేశ్వరం ఏం చేసిందని? అని ప్రశ్నించారు. నదీ జలాల సద్వినియోగానికి కేసీఆర్ చిత్తశుద్ధితో చేసిన కృషికి సీతారామ ప్రాజెక్టే ఓ సజీవ సాక్ష్యమని హరీశ్ రావు అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆన్ చేసినట్లే, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి కూడా మోటర్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని ఆదుకోవాలని ఓ ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బోనాల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు...





సత్యమేవ జయతే -కొండాపూర్‌కిష్టయ్య గూడెం ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మల్కాపూర్ గౌడ కులస్తుల బోనాల ఊరేగింపు మహోత్సవంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు...
అనంతరం మల్కాపూర్ లోని నవజీవన్ శేషాద్రి నగర్ కాలనీలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బోనాల ఊరేగింపులో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... కాలనీవాసులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు... ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు...మల్కాపూర్ , నవజీవన్, శేషాద్రి నగర్
కార్యక్రమంలో పట్నం మాణిక్యం, శివరాజ్ పాటిల్, చింతా గోపాల్ శ్రీధర్ రెడ్డి, విఠల్ తదితరులు పాల్గొన్నారు...



## రాజ్య సభకు నలుగురిని నామినేట్ చేసిన నామినేట్ రాష్ట్రపతి..



### ౼ప్రధాని మోడీ ఆసక్తికరమైన ట్వీట్

సత్యమేవ జయతే- న్యూఢిల్లీభారత రాష్ట్ర ద్రౌపది ముర్ము.. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 80(1)(%ఖ%), 80(3) ప్రకారం తనకు ఉన్న అధికారాన్ని ఉపయోగించి నలుగురిని రాజ్యసభకు నామినేట్ చేశారు.ఉజ్జ్వల్ దేవరావ్ నికం, సి. సదానందన్ మాస్టర్, హర్షవర్ధన్ శృంగ్లా, డాక్టర్ మీనాక్షి జైన్‌లకు చోటు దక్కింది. ఈ నలుగురు భారత దేశంలో వివిధ రంగాల్లో రాణించిన వారే కావడం విశేషం. అయితే రాష్ట్ర పతి ముర్ము నిర్ణయంతో రాజ్యసభకు నలుగురు నామినెట్ కావడంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్లు చేశారు.అందులో మొదట ఉజ్వల్ నికం గురించి ఇలా ట్వీట్ చేశారు.. న్యాయ రంగం పట్ల.. మన రాజ్యాంగం పట్ల ఉజ్వల్ నికంకు ఉన్న అంకితభావం ఆదర్శప్రాయమైనది. ఆయన విజయవంతమైన న్యాయవాది మాత్రమే కాదు.. ముఖ్యమైన కేసుల్లో న్యాయం కోరడంలో కూడా ముందంజలో ఉన్నారు. తన న్యాయవాద వృత్తి జీవితంలో, రాజ్యాంగ విలువలను బలోపేతం చేయడానికి, సాధారణ పౌరులను ఎల్లప్పుడూ గౌరవంగా చూసుకోవడానికి ఆయన ఎల్లప్పుడూ కృషి చేశారు. భారత రాష్ట్రపతి ఆయనను రాజ్యసభకు నామినేట్ చేయడం ఆనందంగా ఉంది. ఆయన పార్లమెంటరీ ఇన్నింగ్స్‌కు నా శుభాకాంక్షలు.మరో ట్వీట్ లో సి. సదానందన్ మాస్టర్ గురించి ఇలా రాసుకొచ్చారు. " సి. సదానందన్ మాస్టర్ జీవితం అన్యాయానికి తలొగ్గడానికి నిరాకరించే ధైర్యం యొక్క ప్రతిరూపం. హింస, బెదిరింపులు దేశాభివృద్ధి పట్ల ఆయన స్ఫూర్తిని అడ్డుకోలేక పోయాయి. ఉపాధ్యాయుడిగా, సామాజిక కార్యకర్తగా ఆయన చేసిన ప్రయత్నాలు కూడా ప్రశంసనీయం. యువత సాధికారత పట్ల ఆయనకు అత్యంత మక్కువ ఉంది. రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేసినందుకు ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు.ప్రధాని హర్ష్ వర్ధన్ శ్రింగ్లా గురించి స్పందిస్తూ.. "హర్ష్ వర్ధన్ శ్రింగ్లా దౌత్యవేత్తగా, మేధావిగా.. వ్యూహాత్మక ఆలోచనాపరుడిగా రాణించారు. సంవత్సరాలుగా, ఆయన భారతదేశ విదేశాంగ విధానానికి కీలక సహకారాలు అందించారు. మన %+%20 అధ్యక్ష పదవికి కూడా దోహదపడ్డారు. భారత రాష్ట్రపతి ఆయనను రాజ్యసభకు నామినేట్ చేయడం ఆనందంగా ఉంది. ఆయన ప్రత్యేక దృక్పథాలు పార్లమెంటరీ కార్యకలాపాలను బాగా మెరుగుపరుస్తాయి.అలాగే డాక్టర్ మీనాక్షి జైన్ గురించి ప్రధాని మోడీ ఇలా రాసుకొచ్చారు. "డాక్టర్ మీనాక్షి జైన్ ను రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆమె పండితురాలు, పరిశోధకురాలు, చరిత్రకారిణిగా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు. విద్య, సాహిత్యం, చరిత్ర, రాజకీయ శాస్త్ర రంగాల్లో ఆమె చేసిన కృషి విద్యా రంగాన్ని గణనీయంగా సుసంపన్నం చేసింది. ఆమె పార్లమెంటరీ పదవీకాలానికి శుభాకాంక్షలు." అని రాసుకొచ్చారు.

## సన్న బియ్యం ధరలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట.

## భారీగా పడిపోయిన సన్న బియ్యం ధరలు!..



తెలంగాణలో సన్న బియ్యం ధరలు గణనీయంగా తగ్గాయి. ఇది పేద, మధ్యతరగతి కుటుంబాలకు మంచి ఊరటను కలిగించింది. గతంలో క్వింటాల్ ధర రూ.5,000-6,000 మధ్య ఉండగా, ప్రస్తుతం అది రూ.4,000-4,500 మధ్యకు పడిపోయింది.
ఈ ధరల తగ్గుదల వెనుక ప్రభుత్వ కీలక చర్యల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.
ధరల తగ్గుదలకు కారణాలు:
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించింది. అంతేగాక, రేషన్ కార్డు కలిగిన ప్రజలకు సరఫరాను పెంచడంతో బహిరంగ మార్కెట్‌లో డిమాండ్ తగ్గింది. ఫలితంగా ధరలు స్వయంగా పడిపోయాయి. జూన్ నుంచి ప్రారంభమైన ఈ ధరల తగ్గుదల, జూలై మొదటివారంలో మరింత ప్రభావం చూపింది.
౼ధరల మార్పులు ఇలా ఉన్నాయి
హెచ్‌ఎంటీ రకం బియ్యం: రూ.5,600 ⟶ రూ.4,600

కర్నూల్ మసూరి: రూ.4,800 ⟶ రూ.4,000

జై శ్రీరామ్ రకం: రూ.5,800 ⟶ రూ.4,600

ఆర్‌ఎన్‌ఆర్, సాంబా రకాలు: క్వింటాలుకు రూ.1,000 వరకూ తగ్గుదల
౼రైతులకు ప్రయోజనమే
ప్రభుత్వ ప్రోత్సాహంతో సన్న వడ్ల సాగు విస్తరించి, దిగుబడి పెరిగింది. ఇది మార్కెట్‌లో సరఫరాను పెంచి ధరల తగ్గుదలకు దారితీసింది. దీంతో రైతులకు ఆదాయం కూడా పెరిగే అవకాశముంది.

రేషన్ లేని కుటుంబాలకు మంచి వార్త

రాష్ట్రంలో సుమారు 30 లక్షల రేషన్ లేని కుటుంబాలు నెలకు సుమారు 60 వేల టన్నుల బియ్యం బహిరంగ మార్కెట్ ద్వారా కొనుగోలు చేస్తున్నాయి. ఇప్పుడు ధరలు తగ్గడంతో వీరికి గణనీయంగా ఆర్థిక లాభం కలుగుతోంది.

వాణిజ్యంపై ప్రభావం

మరోవైపు, ధరలు తగ్గినప్పటికీ, బహిరంగ మార్కెట్‌లో వ్యాపారుల అమ్మకాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. హైదరాబాద్‌లోని రైస్ షాపుల్లో రోజువారీ కొనుగోళ్లు సగానికి తగ్గాయని వ్యాపారులు చెబుతున్నారు. రామంతపూర్‌కు చెందిన ఓ హోల్‌సేల్ వ్యాపారి మాట్లాడుతూ, "250 క్వింటాళ్లు అమ్మేవాళ్లం, ఇప్పుడు 100 క్వింటాళ్లు కూడా అమ్మలేని పరిస్థితి" అన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరిక...





.సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మున్సిపల్ లోని గంగారం వార్డుకి చెందిన కొంతమంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అది వారం వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ . అర్ధ. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి రావడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకార్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీటీసీ ముత్తార్ షరీఫ్, రాజు,ఉస్మాన్, శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుతో ముప్పు'.. మోతాదుకు మించి వినియోగం - ఐ సి ఎం ఆర్

సత్యమేవ జయతే- న్యూఢిల్లీదేశంలో మోతాదుకు మించి ఉప్పు వినియోగం ఉంటోందని, దీని ప్రతికూల ఫలితాలు చాపకింద నీరులా వ్యాపిస్తున్నాయని తాజా అధ్యయనం పేర్కొంది.

హైపర్‌టెన్షన్, స్ట్రోక్, గుండె జబ్బులు, మూత్రపిండాల వ్యాధులతో బాధపడేవారిలో ముప్పు మరింత పెంచుతోందని ఐసీఎంఆర్ (ఐ సి ఎం ఆర్)కు చెందిన 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమిడమాలజీ' శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఉప్పు వినియోగం తగ్గించే ప్రయత్నాల్లో భాగంగా అధ్యయనం చేయడంతో పాటు తక్కువ సోడియం ఉన్న ప్రత్యామ్నాయ ఉప్పుపై దృష్టి సారిస్తున్నారు.



ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) నిబంధనల ప్రకారం.. ఓ వ్యక్తి రోజులో 5గ్రాముల కంటే తక్కువ ఉప్పు తీసుకోవాలి. కానీ, భారత్‌లో పట్టణ ప్రాంతాల ప్రజలు రోజుకు 9.2 గ్రాములు తీసుకుంటుండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఈ వినియోగం 5.6 గ్రాములుగా ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.

౧-సోడియానికి బదులు..

ఉప్పులోని సోడియం క్లోరైడ్‌లో కొంతభాగాన్ని పొటాషియం లేదా మెగ్నీషియం లవణాలతో భర్తీ చేయడం ఆశాజనకంగా కనిపిస్తోందని ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన ఎన్‌ఐఈ సీనియర్ శాస్త్రవేత్త డా.శరణ్ మురళి పేర్కొన్నారు. సోడియం తక్కువ తీసుకోవడం.. రక్తపోటును తగ్గించడంతోపాటు గుండె పనితీరును మెరుగుపరుస్తుందన్నారు. ముఖ్యంగా హైపర్‌టెన్షన్‌తో బాధపడేవారికి ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. రక్తపోటు దాదాపు 7/4 ఎంఎంహెచ్‌జీ తగ్గుతుందని.. ఈ చిన్న మార్పు చాలా పెద్ద ప్రభావం చూపుతుందన్నారు.

ఐసీఎంఆర్ సాయంతో తెలంగాణ, పంజాబ్‌లలో మూడేళ్ల వ్యవధితో కూడిన అధ్యయనాన్ని ఎన్‌ఐఈ ప్రారంభించింది. రక్తపోటు ఉన్న వ్యక్తుల్లో ఉప్పు తగ్గింపు ప్రభావాన్ని అంచనా వేయడం, దీనిపై కౌన్సిలింగ్ ఇవ్వడం వంటి లక్ష్యాలతో దీన్ని చేపట్టినట్లు డా.గణేశ్ కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం అధ్యయనం తొలి ఏడాదిలో ఉందని, క్షేత్రస్థాయి సన్నద్ధత, అంచనాలపై పనిచేస్తున్నామని చెప్పారు. దీనిపై గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలతో కలసి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

౧లభ్యత తక్కువే..

మార్కెట్‌లో తక్కువ సోడియం ఉప్పు (%ూూ%) లభ్యత? ధర ఎలా ఉందనే దానిపై చెన్నైలో 300 రిటైల్ దుకాణాల్లో ఎన్‌ఐఈ సర్వే చేపట్టింది. 28శాతం రిటైల్ దుకాణాల్లో, 52 శాతం సూపర్ మార్కెట్లలో లభ్యమవుతుండగా.. కేవలం 4శాతం చిన్న కిరాణా దుకాణాల్లోనే ఇది అందుబాటులో ఉన్నట్లు తేలింది. అంతేకాదు, సాధారణ ఉప్పు ధర 100గ్రాములకు రూ.2.7 ఉండగా.. ఎల్ఎస్-ఎస్ ధర రూ.5.6గా ఉందని వెల్లడైంది. తక్కువ సోడియం కలిగిన ప్రత్యామ్నాయాలపై సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నామని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ లో సమస్యలతో కొట్టుమిట్టు లాడుతున్న ప్రజలు





**౧వర్షం పడితే ఇంటికి వెళ్లాలంటే భయమేస్తుంది**

**అండర్ డ్రైనేజీ నిండి ఇండ్లలోకి వస్తున్న నీళ్లు**

**పట్టించుకోని గ్రామ పంచాయతీ కార్యదర్శి**

**ఇబ్బందుల్లో ప్రజలు**

**గ్రామపంచాయతీ కార్యదర్శి పైన తీసుకోవాలి**

**సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి డిమాండ్**

**సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పర్యటన**

సత్యమేవ జయతే -సంగారెడ్డి

౹డబల్ బెడ్ రూమ్ లో,అండర్ డ్రైనేజితో , వర్షం వస్తే పోవడానికి ఇబ్బంది పడుతున్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్న పసల్వాది గ్రామపంచాయతీ కార్యదర్శి పైన చర్య తీసుకోవాలని సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో నివాసముంటున్న వారి సమస్యలు తెలుసుకొని ఇక్కడ పర్యటించారు

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పసల్వాది గ్రామపంచాయతీ పరిధిలో 12 బ్లాకులు 329 డబుల్ బెడ్ రూమ్ లో వాసముంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు అండర్ డ్రైనేజీ నిండిపోవడంతో నీళ్లు ఇళ్లల్లోకి వస్తున్న ఎన్నిసార్లు చెప్పిన గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని ఆయన ప్రజలు ఇక్కడ కార్యదర్శి అధికారులు పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు అధికారులు వస్తున్నారు తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం చేయడం లేదని ఆయన అన్నారు అండర్ డ్రైనేజీ లీక్ అవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ఇన్ని సమస్యలు ఉన్నా అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు పేరు గొప్ప ఊరు దిబ్బలా ప్రభుత్వం తయారైన తప్ప ప్రజలకు అనుకూలంగా పనిచేయడం లేదని అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రజలు కావాల్సిన సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు వర్షం వస్తే ఇంటికి పోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు రోడ్లు సరిగా లేక వీధి వీధిలైట్లు సరిగా రాక ఇండ్లలోకి పాములు వస్తున్నాయని ఆయన అన్నారు ఇవన్నీ సమస్యలు పరిష్కారం చేయాల్సిన గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రజలను పట్టించుకోకపోవడం చాలా దారుణమని అన్నారు మిషన్ భగీరథ నీళ్లు వస్తే తప్ప వాళ్లకు నీళ్లు రావడం లేదని అన్నారు ప్రభుత్వము నీళ్ల కోసం ఒక బోరును వేయాలని ఆయన అన్నారు పోవడానికి రోడ్డు సరింగా లేదు వీధిలైట్లు సరిగా లేవు రాత్రి అయితే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు సమస్యలన్నీ పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బీ, శ్రీనివాస్ నాయకులు, అలీ భాయ్, లక్ష్మణ్, యాదయ్యా లక్ష్మణ్, ముక్రం, జావీద్మ,ల్లేశం విట్టలు, రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# డా.అంబేడ్కర్ జాతీయ అవార్డు అందుకున్న డప్పోల్ల రమేష్




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : దళిత ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా - గుంటూరు వారిచే 'డా. అంబేడ్కర్ జాతీయ అవార్డు - 2025'ను ప్రముఖ కవి, రచయిత, ప్రజావాగ్గేయకారులు డప్పోల్ల రమేష్ అందుకున్నారు. ఈరోజు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగిన విశ్వవిద్యాలయ 39వ స్నాతకోత్సవంలో విశ్వవిద్యాలయం చైర్మన్ డా. స్వర్ణలతా దేవి గారు, వైస్ ఛాన్సలర్ కృపాచారి గారు అవార్డును ప్రదానం చేశారు. యూనివర్సిటీ చిహ్నంతో కూడిన మెడల్, మెమొంటో, సర్టిఫికెట్, నగదు బహుమతితో పాటు శాలువాతో సత్కరించారు. విశ్వవిద్యాలయం చైర్మన్ డా. స్వర్ణలతా దేవి గారు, వైస్ ఛాన్సలర్ కృపాచారి గారు మాట్లాడుతూ చిన్న నాటి నుంచే బాల గాయకుడిగా ప్రజా పోరాటాల్లో పాటై పోటెత్తిన డప్పోల్ల రమేష్ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో క్రియాశీలకంగా పనిచేయడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సాగిన తెలంగాణ, దండోరా, దళిత, బహుజన, ప్రజా పోరాటాల్లో నిర్విరామంగా కృషి చేస్తున్న ప్రముఖుడన్నారు. ఉద్యమానికి సాహిత్యోద్యమాన్ని జోడించి సాంస్కృతికోద్యమాన్ని నడిపిస్తున్న విలక్షణ కవి అని కొనియాడారు. గద్దర్, వంగపండు, మాష్టార్జీ వంటి ప్రజాకవుల వారసత్వ పరంపరలో భాగంగా డప్పోల్ల రమేష్ కళా ప్రదర్శన ద్వారా విశేష ప్రజాదరణ పొందుతున్నారని కొనియాడారు. సామాజిక సాంస్కృతిక ఉద్యమ సాహిత్య కళా తదితర బహుళ రంగాల్లో ఏకకాలంలో క్రియాశీలకంగా పనిచేయడం డప్పోల్ల రమేష్ కు మాత్రమే సాధ్యమని కొనియాడారు. చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలు చుట్టుముట్టాయి. ఆర్థికంగా కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. అయినా ఇవేమీ ఆయన కార్యాచరణకు అడ్డంకిగా భావించలేదు. ఉద్యమ నిబద్ధత పట్టుదల క్రమశిక్షణతో కూడిన ఆయన సామాజిక సాహిత్య సాంస్కృతిక కళా జీవితపు త్యాగాన్ని పరిశీలించిన కమిటీ ఈ అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. ఇంతటి ఆచరణ వాది అయిన డప్పోల్ల రమేష్ కు ఈ అవార్డు ఇవ్వడం యూనివర్సిటీకి మరింత గౌరవం లభించిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.త్కారం అనంతరం డప్పోల్ల రమేష్ తన పాట - ఆట - మాటలతో సభను అలరించాడు. 'బోలోరే జై భీం... జై జై బోలోరే జై భీం...' పాట పాడుతున్నంతసేపు చప్పట్లతో ఆడిటోరియం మార్మోగింది. ఈ కార్యక్రమంలో దళిత్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖ నటుడు కోట శ్రీనివాస రావు మృతికి సంతాపం తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



సత్యమేవ జయతే -హైదరాబాద్ పముఖ సినీ నటుడు కోటా శ్రీనివాస్ రావు మరణించిన విషయం తెలుసుకొని నేడు హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి వారి బౌతిక దేహానికి పూలమాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజలు, తెలుగు సినిమా రంగం గొప్ప నటుడిని కోల్పోయిందన్నారు.

కోట శ్రీనివాసరావు విలక్షణ వెండితెర నటుడు అని వారితో తనకున్న ఆత్మీయా సన్నివేశాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ కోట ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## పంచాయితీ రాజ్ ఎ.ఈ జగదీష్ బాబు రూ.90వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు....



సత్యమేవ జయతే- పెద్దపల్లి పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం వద్ద పంచాయతీరాజ్ ఏఈ జగదీష్ బాబు 90వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా కరీంనగర్ ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు..

కాల్వ శ్రీరాంపూర్ పంచాయతీరాజ్ ఏఈ జగదీష్ ఓదెల మండలం బాయమ్మపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ రాజు నుండి సీసీ రోడ్డు బిల్లు మంజూరు కోసం 90వేల రూపాయలు డిమాండ్ చేసి తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు పట్టుకున్నారు...

## నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ కంది మండల అధ్యక్షులుగా జహంగీర్

**నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్ గారు బాధ్యతలు అప్పగించారు**



సత్యమేవ జయతే - కంది కంది : నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ కంది మండల అధ్యక్షునిగా జహంగీర్ను నియమిస్తూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్ గారు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశంలోని ములవాసుల అభివృద్ధి, వారి సంస్కృతిని కాపాడుకోవడం కోసం కృషి చేస్తుందని అన్నారు. యువతలో చైతన్యం కోసం కృషి చేయాలని అన్నారు.%-% జహంగీర్ గారు మాట్లాడుతూ

భారత ములవాసుల ఫోరం (ఎన్ఎఫ్ఐ) కమిటిలను ప్రతి గ్రామంలో, మరియు కంది మండలంలో త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. అలాగే మరెన్నో వారి సంస్కృతిని కాపాడుకోవడం కోసం కృషి వంతు కృషిని చేస్తా అన్నారు. తనను నియమించిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్ గారికి కృత్ణతలు తెలిపారు.

# నవాబ్ పేట్ మండల కేంద్రం లో సమావేశం యూత్ కాంగ్రెస్ నాయకులు...

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... నవాబ్ పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్చ్ సయ్యద్ ఖాలీద్ అహ్మద్ గారి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొండగల నాగేందర్ రెడ్డి గారి యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఇంచార్చులు రామచంద్రారెడ్డి,జీ.అరవింద్ గారి చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు మెతుకుపల్లి మైపాల్ అసెంబ్లీ ఇంచార్జి మహమ్మద్ అబ్దుల్ వసీం గారి ఆదేశాల మేరకు ఆదివారం నవాబ్ పేట మండలంలో యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో మండలం కమిటీ,గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు సోషల్ మీడియా అధ్యక్షులు ఎంపికను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ నిర్వహించడం జరిగింది.ఇట్టి కమిటీలకు వైట్ యాప్ ద్వారా రేపటి నుండి మండలలోని ప్రతీ గ్రామంలో వేయడం జరుగుతుందని చర్చించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు గణపురం ప్రసాద్ గారు,చేవెళ్ల అసెంబ్లీ శబర్ నాథ్ రెడ్డి గారు,మండలయూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పాండు రంగారెడ్డి , యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ మల్కయ్య గారు,అమ్మిర్ , రాజు బుజంగం , అద్నన్,జీ.




మధు సుధన్ గౌడ్ ,ఏక్బాల్ కృష్ణ ,మల్లేశం, మీరాజ్ ,కిరణ్ ,సంతోష్ చారి గారు, నవీన్ , వెంకటేష్ గౌడ్ గారు, మ్యూజిప్ గారు,వెంకటేష్ , విజయ్ కుమార్ ,శ్రీనివాస్ గారు,మల్లేశం. మొదలైన వారు పాల్గొన్నారు..

## జూలై 14,15 తేదీల్లో వికారాబాద్ పట్టణం లో జరిగే కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య పిలుపు.



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..యాలాల:కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్)వికారాబాద్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులు జూలై 14,15 తేదీలలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యాలయం లొ నిర్వహిస్తున్నాం.ఈ క్లాసుల జయప్రదానికి విరివిగా హార్దిక,ఆర్థిక సహకారాన్ని అందించి శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య పిలుపు నిచ్చారు.కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (%ఖఖూా%) సామాజిక శిక్షణ తరగుతులు జయప్రదం చేయాలని పత్రిక ప్రకటన విడుదల చేస్తు.ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,లి
మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఎన్నికలలో ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం పథకం లొ దళిత కుటుంబాలకు 12 లక్షల రూపాయలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టో ఎన్నికల ముందు ప్రగల్బాల్ పలకడం జరిగింది.కానీ ఇప్పటివరకు అంబేద్కర్ ఉన్నట్ట లేనట్టా అని ప్రశ్ని%శీ%చ్చారు.రాజీవ్ యువ వికాసం వలన దళితులకు ఒనగూరేదేమి లేదని అన్నారు.సంక్షేమ పథకాల జాడే లేదన్నారు.ఎన్నో ఆశలతో ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం దళిత యువకులు ఎదురు చూస్తున్నారని,ఏ
ఒక్క స్కీమ్ అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు.ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ పేరుతో ప్రస్తుతం ఉన్న గురుకులాలను ఎత్తివేయడం మానుకోవాలని అన్నారు.నాణ్యమైన విద్యా,వైద్యం అందరికి ఉచితంగా అందించాలని కోరారు.జూలై 14,15 తేదీల్లో వికారాబాద్ జిల్లా కేంద్రం లో జరిగే క్లాసులకు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 600 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు,క్లాసులకు ముఖ్య అతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబుతో పాటు రాష్ట్ర,నాయకులు,శోభన్, కోట రమేష్ హాజరై క్లాసులు బోధించనున్నట్లు వారు తెలిపారు

## జోగులాంబ గద్వాల జిల్లాలో తహసీల్దార్లు పేద ప్రజల భూ సమస్యలు పరిష్కరించాలి

**- తహసీల్దార్లు పేద ప్రజలను ఆఫీసులకు త్రిప్పుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు**

**- భూ భారతి చట్టం క్రింద భూ సమస్యలు పరిష్కరించడానికి అన్ని వెసులు బాటు ఉన్నా కూడా పేద ప్రజల భూ సమస్యలుకు ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారు**

**- బాధ్యతగా పారదర్శకంగా తహాహసిల్దార్లు పనిచేయడం లేదని అన్నారు**

**- రూలింగ్ పార్టీనాయకులు పైరవి కారులు చెప్పిన భూముల పైనే దృష్టి సామాన్యుడు ఆఫీసులకు కాళ్ళు అరిగేలా త్రిప్పుతారు**

**- పేద ప్రజలు ప్రజా వానిలో ఇచ్చిన భూ సమస్యలు పరిష్కారం కావడం లేదు**

- భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మాచర్ల ప్రకాష్ గారు



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాలజోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలో పేద ప్రజల భూ సమస్యలు పరిష్కరించడం లేదని పేద ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మాచర్ల ప్రకాష్ గారు అన్నారు , తహసిల్దార్లు రూలింగ్ పార్టీ నాయకులు చెప్పినవి పైరవి కారులు తీసుకువచ్చిన వాటినే పరిష్కరిస్తున్నారని పేద ప్రజలను మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు
ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో పేద ప్రజలు ఇచ్చే పిర్యాదులు పరిష్కారం కూడా కావడంలేదని వారం వారం తిరుగుతూనే ప్రజలు ఉంటారని వారికి భూ సమస్యల పట్ల మోక్షం కలగడం లేదని అన్నారు భూ భారతి చట్టం క్రింద భూ సమస్యలు పరిష్కరించడానికి అన్ని వెసులు బాటు ఉన్నా కూడా పేద ప్రజల భూ సమస్యలుకు ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారనీ అన్నారు, కొన్ని ఎక్సెస్ లో ఉన్న కూడా రిజిస్టర్స్ చేస్తున్నారని అన్నారు , ప్రభుత్వ, అసైన్డు, సీలింగ్, భూదానం భూములు అన్యాక్రాంతమైన తాసిల్దార్లు పట్టించుకోకుండా చోద్యం చేస్తున్నారని అన్నారు,, ప్రతి భూ సమస్యకి తాహసిల్దార్లే కారణమని అన్నారు పేద ప్రజలకి వెంటనే భూ సమస్యలు పరిష్కరించాలని లేదంటే భీమ్ ఆర్మీ పోరాటం చేస్తుందని అన్నారు

## చేసేదే దొంగ పనులు పైగా దళిత నాయకుడికి బెదిరింపులు-మారని పల్లె లక్ష్మణ్ గౌడ్ తీరు






సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ :
హిమాయత్ నగర్ గౌడ్ హాస్టల్స్ కు అధ్యక్షుడిగా పని చేసిన పల్లె లక్ష్మణ్ గౌడ్ అతడి జిత్తుల మరితనానికి, దొంగ పనులకు పెట్టింది పేరు.గతంలో గౌడ్ హాస్టల్స్ కు సంబంధించి ఫోర్జరీ సంతకాలకు పాల్పడిన పల్లె లక్ష్మణ్ గౌడ్ పైన నారాయణగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఫలితంగా అప్పుడు గౌడ్ హాస్టల్స్ కు అధ్యక్షులుగా కొనసాగుతున్న ఆయనను బర్తరఫ్ చేయడం జరిగింది. అంతేకాకుండా సికింద్రాబాద్ లోని న్యూ క్లబ్బుకు కూడా అధ్యక్షుడి గా ఉన్న ఆయనను కోవిడ్ లాక్ డౌన్ లో మద్యం బాటిల్లు అమ్ముకున్నారంటూ వచ్చిన ఆరోపణలపై న్యూ క్లబ్ అధ్యక్షుడు పదవి నుండి తప్పించి అతనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది ఫలితంగా పల్లె లక్ష్మణ్ గౌడ్ పై %ూ%3 సెక్షన్ కింద కేసు నమోదు అయింది. అయితే న్యూ క్లబ్ లో మెంబర్ అయినటువంటి దళిత సీనియర్ నాయకులు గోపాల్ పల్లె లక్ష్మణ్ గౌడ్ పై నమోదైన కేసును బలపరుస్తూ కేసులో జోక్యం చేసుకున్నారు. అయితే పల్లె లక్ష్మణ్ గౌడ్ కేసులో నుండి తొలగిపోవాలని లేకపోతే చంపేస్తానంటూ రెండుసార్లు మారేడుపల్లి,మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో బెదిరించగా దళితసీనియర్ నాయకులు గోపాల్ ఫిర్యాదు మేరకు మారేడ్పల్లి పోలీస్ స్టేషన్ లో %ఖీ×=% 135/2025 సెక్షన్ 3/1/%=/ాా/ాజూజుజూాూజు%2015 కింద కేసు నమోదయింది. అంతేకాకుండా పల్లె లక్ష్మణ్ గౌడ్ పైన చర్చి స్థలాలను ఆక్రమించి కబ్జా చేస్తున్నాడంటూ ఆరోపణలు సైతం ఉన్నాయి.చట్టాలు,కేసులు అంటే భయం లేకుండా దళిత నాయకులను సైతం చంపుతానంటూ బెదిరిస్తున్న పల్లె లక్ష్మణ్ గౌడ్ అక్రమాల పైన వెంటనే పూర్తిస్థాయిలో విచారణ జరిపించి అతని అవినీతి బాగోతాన్ని బయటపెట్టాలని అతని బారి నుండి దళితులకు రక్షణ కల్పించాలని నేషనల్ అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షులు మన్నె శ్రీధర్ రావు ప్రభుత్వాన్ని,పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళితుల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## గద్వాల జిల్లా గ్రంథాలయంలో బాత్రూంల దుర్వాసనతో తీవ్రమైన ఇబ్బందులకు గురి అవు తున్న గ్రంథాలయ పాఠకులు

**- రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ గారికి ఫిర్యాదు**

**సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల**

**జోగులాంబ గద్వాల : బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**

**పట్టించుకోని గ్రంథాలయ సెక్రెటరీ, తక్షణమే గ్రంథాలయ సెక్రెటరీ శ్యామ్ సుందర్ పైన చర్యలు తీసుకొని తొలగించాలి.**



గద్వాల జిల్లా కేంద్రం కు విచ్చేసిన సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని వారికి ఫిర్యాదు చేయడం జరిగింది.
- ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ...
గ్రంథాలయ సెక్రటరీ నెలకు రెండు మూడు సార్లు వస్తున్నారని ఇక్కడ చాలా రోజుల నుంచి బాత్రూమ్స్ లెట్రిన్ రూమ్స్ విపరీతమైన దుర్గంధం వాసన వస్తుంది అని, ఎన్నిసార్లు విన్నవించిన కూడా పట్టించుకోవడంలేదని, ఈ వాసనకు ఇక్కడ కూర్చోలేకపోతున్నామని పాఠకులు ఆవేదన చెందడం బాధాకరమని అన్నారు. గ్రంథాలయ సెక్రటరీ కనీసం గ్రంథాలయంను పరిశుభ్రంగా ఉంచడం లేదని, వెంటిలేటర్స్ సరిగా లేవని, కూర్చున్న కుర్చీలు దుమ్ముతో కూడి శుభ్రం చేసే పరిస్థితి లేదని, త్రాగడానికి వాటర్ సరిగా పెట్టడం లేదని అన్నారు.
అదేవిధంగా మంత్లీ మ్యాగజైన్స్ కానీ గ్రంథాలయం కు సంబంధించిన మెటీరియల్స్ కానీ తీసుకురావడం లేదని పాఠకులు వాపోతున్నారని అన్నారు. కింది సాయి ఉద్యోగస్తులకు సెక్రటరీ సరైన సమయంలో జీతాలు చేయక వారి నుంచి లంచాలు ఆశిస్తున్నారని కొంతమంది వాపోతున్నారని అన్నారు. మీకు జీతాలు చేయాలంటే నాకు ముడుపులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్న సెక్రటరీ.
అదేవిధంగా సెక్రటరీ మీద చైర్మన్, చైర్మన్ మీద సెక్రటరీ ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటున్నారు తప్ప ఇక్కడ సమస్యలను సాల్వ్ చేసే పరిస్థితి లేకపోవడం దౌర్భాగ పరిస్థితి అన్నాను అన్నారు.
అన్ని జిల్లాలలో గ్రంథాలయ భవనాలు ఉంటే మా జోగులాంబ గద్వాల జిల్లాలో గ్రంథాలయ భవనం మధ్యలోనే ఆపివేయడం దురదృష్టకరమన్నారు.
తక్షణమే నిర్మాణంలో ఉన్న గ్రంథాలయాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.గతంలో గ్రంథాలయ నిర్మాణానికి వచ్చిన నిధులను పక్కదారి పట్టించిన వారి పైన ఎంక్వయిరీ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక మండలాల్లో ఉన్నటువంటి గ్రంథాలయ పరిస్థితి చాలా దారుణం అక్కడ పట్టించుకునే పరిస్థితి లేదు. గట్టు మండలంలో విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ అక్కడ పని చేయకుండా జిల్లా కేంద్రంలో ఉంటూ జీతాలు తీసుకునేలా ప్రోత్సహిస్తున్న సెక్రటరీ.
వడ్డేపల్లి లో పనిచేసే రికార్డ్ అసిస్టెంట్ కరుణాకర్ గారికి ఐదు నెలల జీతాలు చెల్లించలేదు. జీతాలు చెల్లించుటకు ముడుపులు చెల్లించాలని కార్యదర్శి బహిరంగనే అడుగుతున్నాడు అని ఉద్యోగస్తులు బోరు వెలగకుతున్నారు.గతంలో కూడా పలుమార్లు కలెక్టర్ గారికి విన్నవించడం జరిగిందని అని అన్నారు. వీటి అన్నింటికీ నిర్లక్ష్యమునకు కారణం గ్రంథాలయ సెక్రెటరీ శ్యామ్ సుందర్ యే కాబట్టి తక్షణమే గ్రంథాల సెక్రెటరీని తొలగించి రెగ్యులర్ సెక్రెటరీ నియమించాలని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ని డిమాండ్ చేశారు.
వినతి పత్రంను ఇచ్చిన కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, అడ్వకేటు మధుసూదన్ బాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి గార్లతో కలిసి ఇవ్వడం జరిగింది.

## కల్వకుంట్ల కవిత ఎంఎల్సీ గారి మీద జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేసిన చింతపండు నవీన్ పైన వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలి.



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాలజోగులాంబ గద్వాల : బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య
పైగా అన్న మాటలు తెలంగాణ ప్రజల ఊత పదం అని సమర్థించుకోవడం దుర్మార్గం. తీన్మార్ మల్లన్న మాట్లాడటం తొలిసారి కాదు.
గతంలో గౌరవ కేసీఆర్ గారి మీద, కేటీఆర్ గారి మీద, ఇతర నాయకుల మీద కూడా ఇలాంటి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశాడు.
మీడియా హౌస్ ముసుగులో ప్రజా ప్రతినిధులను ఆధారాలు లేకుండా నిందించడం, అసభ్య పదజాలంతో దూషించడం సరికాదు, మహిళా నాయకురాలు కవిత కు బహిరంగ క్షమాపణలు చెప్పాలి.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తుందని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ . ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని చిట్టెంపల్లిలో మృతి చెందిన కావలి రామచంద్రయ్య, గిరిగెట్ పల్లి రత్నమ్మ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పట్టణ పార్టీ అధ్యక్షులు కుమ్మరపల్లి గోపాల్ ముదిరాజ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు నర్సింలు బిచ్చయ్య నాగభూషణం విట్టలయ్య తదితరులున్నారు.

# ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు తాగునీటి కష్టాలు...

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్: గత సంవత్సరం నుంచి తాగునీటి సరఫరాకు ఆటంకాలు ఎదురవుతున్నాయి.. వాటికి అనేక కారణాలు కూడా ఉన్నాయి.. కొన్ని ప్రజల వలన, మరికొన్ని ప్రకృతి వైపరీత్యాల వలన..ఇంకొన్ని పైప్ లైన్లు డ్యామేజ్ అవడం, మోటార్లు రిపేర్లు కావడం ఇలా అనేక కారణాల వలన ప్రజలకు తాగునీటి కష్టాలు వస్తున్నాయి..

కారణం ఏదైనా ప్రజలు చూసేది మాత్రం ప్రభుత్వం, అధికారుల వైపే చూస్తారు.. వాళ్ళనే నిలదిస్తారు..

కనుక ప్రజలకు మినిమం సౌకర్యం అయిన తాగునీటిని అందించాలని ఒక మంచి ఉద్దేశంతో అధికారులు, ప్రభుత్వం పని చేయాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులు కూడా ఇలాంటి ఇబ్బందుల మీద సీరియస్ గా యాక్షన్ తీసుకోవాలి.. లేకపోతే ప్రజలలో మీ మీద ఉన్న నమ్మకం, గౌరవం కోల్పోయేలా చేస్తాయి తద్వారా భవిష్యత్తు లో ఓటమి చూడాల్సి వస్తుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..



# రైళ్లలో ఇక భద్రతకు పెద్దపీట... చీమ చిటుక్కుమన్నా తెలిసిపోతుంది!

**-ప్రయాణికుల భద్రతపై రైల్వే శాఖ కీలక నిర్ణయం**

**-74 వేల రైలు కోచ్ లలో సీసీ కెమెరాలు**

**౨-ఇప్పటికే ట్రయల్స్ నిర్వహణ**





సత్యమేవ జయతే –హిందుస్తాన్ ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తూ, రైల్వే శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న 74,000 రైలు కోచ్‌లలో త్వరలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. తలుపుల వద్ద ఈ కెమెరాలు అమర్చనున్నారు. ఈ చర్య ప్రయాణికుల భద్రతను గణనీయంగా మెరుగుపరుస్తుందని, ప్రయాణికులను లక్ష్యంగా చేసుకునే దుండగులు మరియు ముఠాలను నిరోధిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

నార్తర్న్ రైల్వేలో లోకో ఇంజన్లు మరియు కోచ్‌లలో విజయవంతంగా సీసీటీవీ కెమెరాల ట్రయల్స్ నిర్వహించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. శనివారం జరిగిన ఒక సమావేశంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్నీత్ సింగ్ బిట్టూ మరియు రైల్వే బోర్డు అధికారులు లోకోమోటివ్‌లు మరియు కోచ్‌లలో సీసీటీవీ కెమెరాల ట్రయల్స్ మరియు ఏర్పాటు యొక్క పురోగతిని సమీక్షించారు.

ప్రతి రైలు కోచ్‌కు డోమ్ తరహా నాలుగు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో ప్రవేశ మార్గంలో రెండు కెమెరాలు ఉంటాయి. అదేవిధంగా, ప్రతి లోకోమోటివ్‌లో ఆరు సీసీటీవీ కెమెరాలు ఉంటాయి. వీటిలో ఒకటి ముందు వైపు, ఒకటి వెనుక వైపు మరియు రెండు వైపులా ఉంటాయి. లోకో యొక్క ప్రతి క్యాబ్‌లో (ముందు మరియు వెనుక) ఒక డోమ్ సీసీటీవీ కెమెరా మరియు రెండు డెస్క్–మౌంటెడ్ మైక్రోఫోన్‌లు అమర్చబడతాయి.

గంటకు 100 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో ప్రయాణించే రైళ్లలో కూడా మరియు తక్కువ వెలుతురు ఉన్న పరిస్థితుల్లో కూడా అధిక–నాణ్యత గల దృశ్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని వైష్ణవ్ రైల్వే అధికారులను కోరారు. ఇండియా ఏఐ మిషన్‌తో భాగస్వామ్యంతో, సీసీటీవీ కెమెరాల ద్వారా సేకరించిన డేటాపై కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగాన్ని అన్వేషించాలని రైల్వే మంత్రి అధికారులను ప్రోత్సహించారు.ప్రయాణికుల భద్రతలో భారతీయ రైల్వే తన వేగం పెంచింది. రైలు డోర్ల వద్ద సిసిటీవీల ఏర్పాటుకు కీలక నిర్ణయం తీసుకున్నా రు. దొంగలు, జులాయిలు ఎక్కువగా మహిళల మెడల్లో నుంచి నగలు, బ్యాగులు లాక్కుని వెళ్లుతున్న వైనం గుర్తించి నివారణకు చర్యలు చేపట్టారు. బోగీకి ఉండే రెండు డోర్లకు ఒకొక్కటి చొ ప్పున వీటిని నెలకొల్పుతారు. భద్రతా చర్యల్లో భాగంగా మొత్తం 74వేల కోచ్‌లకు సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సంబంధిత ఏర్పాటుకు ఆమోదం తెలిపారని రైల్వే అధికారులు ప్రకటన వెలువరించారు. ప్రయాణికుల కదలికలను, ప్రత్యేకం గా అనుమానాస్పద వ్యక్తుల సంచారాన్ని పసిగట్టేందుకు, నేరాలు జరిగినప్పుడు నేరస్తులను పట్టుకునేందుకు ఈ కెమెరాలు ఉపయోగపడుతాయి. ప్రయాణికుల మాదిరిగా లోపలికి చేరే దుండగులు, ముఠాలను గుర్తించేందుకు సకాలంలో నివారణ చర్యలకు ఈ కెమెరాలతో వీలేర్పడుతుందని అధికారి ఒకరు తెలిపారు.నార్తర్న్ రైల్వే లోకో ఇంజిన్లు, కోచ్‌లకు ఇప్పుడు ప్రయోగాత్మక రీతిలో అమర్చిన సిసిటీవీ కెమెరాల ఏర్పాట్లు విజయవంతం అయిన దశలో మొత్తం బోగీలకు ఈ ఏర్పాట్లు చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. వంద కిలోమీటర్ల వేగంతో సాగే రైళ్లలో కూడా దుండగుల ముఖాలు స్పష్టంగా కనబడేలా సరైన దృశ్యీకరణ ఉండే కెమెరాలను ఏర్పాటు చేస్తారని అధికారులు తెలిపారు. వెలుతురు తక్కువ ఉండే సమయంలో కూడా ఈ సిసిటీవీ కెమెరాలు శక్తివంతంగానే పనిచేస్తాయి. ఇక కెమెరాల ఏర్పాటు ద్వారా లభ్యం అయ్యే డాటాతో సక్రమ సత్వర రీతిలో నేరాలను చేదించేందుకు, నేరగాళ్లను పట్టుకునేందుకు అవసరం అయిన రీతిలో ఎఐ పరిజ్ఞానం వాడుకోవాలని రైల్వే మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. కేవలం డోర్ల వద్ద సిసిటీవీల ఏర్పాట్లు వల్ల లోపల ప్రయాణికుల గోప్యతకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. కేవలం గేట్ల వద్ద దుండగులను అదుపులో పెట్టేందుకు ఇవి ఉపయోగపడుతాయని వెల్లడించారు.

# మళ్లీ భయపెడుతున్న నిపా వైరస్..! ఆరు జిల్లాల్లో హై అలెర్ట్.. ఇప్పటికే ఇద్దరు మృతి




నిపా వైరస్ మరోసారి కలకలం సృష్టించింది. 57 ఏళ్ల వ్యక్తి మరణంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. కాంటాక్ట్ ట్రేసింగ్, నిఘాను వేగవంతం చేసింది. 46 మందిని గుర్తించారు. జ్వరం లక్షణాలున్నవారు వైద్య సహాయం తీసుకోవాలని సూచించారు. ఆరు జిల్లాల్లోని ఆసుపత్రులకు హెచ్చరిక జారీ చేశారు. %ఇండియాలో మరోసారి నిపా వైరస్ కలకలం మొదలైంది. ఇప్పటికే ఈ వైరస్ సోకి ఓ వ్యక్తి మరణించాడు. జూలై 12న మరణించిన కేరళలోని పాలక్కాడ్ జిల్లాకు చెందిన 57 ఏళ్ల వ్యక్తికి నిపా వైరస్ సోకినట్లు అనుమానం రావడంతో, ప్రభుత్వం ఆ ప్రాంతంలో కాంటాక్ట్ ట్రేసింగ్, క్షేత్రస్థాయి నిఘాను వేగవంతం చేసింది. అతని నమూనాలను మంజేరి మెడికల్ కాలేజీలో పరీక్షించగా, నిపా పాజిటివ్‌గా వచ్చినట్లు ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ ఒక ప్రకటనలో తెలిపారు. పూణేలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ నుండి నిర్ధారణ కోసం ప్రభుత్వం ఎదురు చూస్తోందని వెల్లడించారు.ఇటీవలి రోజుల్లో కేరళలో నిపా సంబంధిత మరణం ఇది రెండవది. మలప్పురం స్థానికుడు ఇటీవల ఈ ఇన్ఫెక్షన్ కారణంగా మరణించగా, పాలక్కాడ్ జిల్లాకు చెందిన మరొక వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో ఆ వ్యక్తితో సంబంధం ఉన్న 46 మంది వ్యక్తుల జాబితాను రూపొందించారు. కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్నవారిని గుర్తించడంలో సహాయపడటానికి %జజుఎ% ఫుటేజ్, మొబైల్ టవర్ లొకేషన్ డేటాను ఉపయోగించారు. రోగి ఇటీవలి కదలికల వివరణాత్మక రూట్ మ్యాప్, దగ్గరి పరిచయాలను గుర్తించడానికి కుటుంబ వృక్షంతో పాటు తయారు చేశారు.ఇతరులలో ఏవైనా లక్షణాలను గుర్తించడానికి ఆరోగ్య బృందాలు ఇప్పుడు ఈ ప్రాంతంలో జ్వరం పర్యవేక్షణను నిర్వహిస్తున్నాయి. ఫీల్డ్ టీమ్‌లను బలోపేతం చేశాం, అందుబాటులో ఉన్న అన్ని డేటాను పరిస్థితిని పర్యవేక్షించడానికి ఉపయోగిస్తున్నాం అని జార్జ్ అన్నారు. పూణేలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ నుండి నిర్ధారణ వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోనున్నారు. కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, ప్రతిస్పందన బృందాన్ని పెంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పాలక్కాడ్, మలప్పురం జిల్లాల ప్రజలు ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో ఆసుపత్రులకు అనవసర సందర్శనలను నివారించాలని అధికారులు కోరారు. చికిత్స పొందుతున్న స్నేహితులు లేదా బంధువుల సందర్శనలను కచ్చితంగా పరిమితం చేయాలని అధికారులు తెలిపారు.ఆరోగ్య సంరక్షణ కార్మికులు, రోగులు, వారి సహచరులు సహా ఆసుపత్రికి వచ్చే వారు ఇద్దరూ ఎల్లప్పుడూ మాస్క్‌లు ధరించాలని అధికారులు సూచనలు జారీ చేశారు. అలాగే కేరళలోని ఆరు జిల్లాల్లోని ఆసుపత్రులకు నిపా హెచ్చరిక జారీ చేశారు. పాలక్కాడ్, మలప్పురం, కోజికోడ్, కన్నూర్, వయనాడ్, త్రిస్సూర్‌లోని ఆస్పత్రులకు హెచ్చరిక జారీ చేశారు. జ్వరం, నిపాను పోలిన లక్షణాలు, మెదడువాపు, హై–గ్రేడ్ జ్వరంతో సహా ఏవైనా లక్షణాలు కనిపిస్తే నివేదించాలని ఆసుపత్రులను ఆదేశించినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. %ఔనూ% ప్రకారం నిపా వైరస్ అనేది జూనోటిక్ వ్యాధి, ఇది జంతువుల నుండి మానవులకు వ్యాపిస్తుంది. కలుషితమైన ఆహారం ద్వారా లేదా మానవుని నుండి మానవునికి ప్రత్యక్ష సంబంధం ద్వారా కూడా వ్యాపిస్తుంది. నిపా వైరస్ కాంటాక్ట్ జాబితాలో ఇప్పుడు మొత్తం 543 మంది ఉన్నారు. వీరిలో 46 మంది కొత్తగా నిర్ధారించబడిన కేసుతో సంబంధం కలిగి ఉన్నారని తేలింది.

**భారతదేశ చరిత్రలోని చరితాత్మక నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బీసీలకు 42 శాతము రిజర్వేషన్ కల్పించినందుకు నవాబుపేట్ మండలం బిసి సమాజం. రుణపడి ఉంటాము. నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య.**



. సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా.. తెలంగాణా ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు భారత దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఎన్నో ఏండ్ల కలలు నిజం చేస్తూ బీసీలు అత్యధికంగా ఉన్నచోట బీసీలకు ఉద్యోగాల్లో గాని స్థానిక సంస్థల పదవుల్లో గాని ఉన్నత స్థానం కల్పించాలని సదుద్దేశంతో ఏదైతే ఈ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటిస్తూ ఆర్డినెన్స్ జారీ చేసిన ముఖ్యమంత్రి గారికి సహచర మంత్రులకు బీసీ సంక్షేమం తరపున మంత్రివర్గంలో సభ్యులకు అందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ

గత పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వంలో ఎన్నడూ కూడా బీసీల గురించి ఆలోచించలే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతంఇచ్చినందుకు టిఆర్ఎస్ పార్టీ జీవించుకుంటలేదు ఎందుకంటే బీసీలు ఎదుగుతుంటే టిఆర్ఎస్ పార్టీకి పుట్టగతులు ఉండవని ఆయన హెచ్చరించారు..

**తీన్మార్ మల్లన్న కార్యాలయం పై దాడి చేయడం సరైనది కాదు**

**తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొనింటి సురేష్.**



సత్యమేవ జయతే మోమిన్ పేట./:ఎమ్మెల్సీహాతీన్మార్ మల్లన్న కార్యాలయంపై తెలంగాణ జాగృతి కార్యకర్తల దాడి చేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, తెలంగాణహాసర్పంచుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొనింటి సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ కవిత ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉద్యమం చేపట్టగా, కవిత చర్యలను తప్పుబడుతూ తీన్మార్ మల్లన్న తన యూట్యూబ్ లైవ్ షోలో వ్యక్తిగత విమర్శలు చేశారని తెలిపారు. ఈ కారణంగా బీఆర్ఎస్ మద్దతుదారులు, ముఖ్యంగా జాగృతి కార్యకర్తలచే దాడి జరిగిందని ఆరోపించారు. ఆఫీసు సిబ్బందితో పాటు, అద్దాలు, కుర్చీలు, బల్లలు ధ్వంసం చేశారన్నారు. ఈ పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు మల్లన్న గన్ మెన్ గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు చేయడం జరిగిందని తెలిపారు. దాడి సమయంలో కార్యాలయంలోనే ఉన్న మల్లన్న చేయికి గాయం కాగా, పలువురు మల్లన్న కార్యాలయ సిబ్బందికి కూడా గాయాలు కాగా కార్యాలయంలో రక్తంతో బిబత్స వాతావరణం నెలకొందన్నారు. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే అయినప్పటికీ, కార్యాలయాలపై దాడులు చేయడం, ఆస్తి నష్టం కలిగించడం వంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. డీసీపీ మరియు పోలీస్ ఉన్నతాధికారులు ఘటనపై సమగ్ర విచారణ జరిపి, దాడికి యత్నించిన తెలంగాణ జాగృతి, బిఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకొని ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేసారు.

## విద్యా వ్యవస్థ ధ్వంసం అయింది



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత 10 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థ పూర్తిగా ధ్వంసం అయిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. డైట్ కళాశాల విశ్రాంత అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనం ప్రభుత్వ బిఈడి కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వ కళాశాలల్లో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను గత ప్రభుత్వం విస్మరించి కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేదని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి విద్యా సంవత్సరం 9వేల అమ్మ ఆదర్శ పాఠశాలలో మైలిక వసతులు కల్పన చేశామని గుర్తు చేశారు. ఇంకో తరం కష్టపడితే కానీ గత 10 సంవత్సరాల కాలంలతో జరిగిన నష్టాన్ని పూడ్చలేని స్థితికి కల్వకుంట్ల కుటుంబమే కారణమని అన్నారు.

సంవత్సరానికి రూ 72వేల కోట్ల నిధులను కేవలం మిత్తులకే కడుతున్నామని, లక్ష కోట్ల రూపాయలను కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా బూడిదలో పోసిన పన్నీరు చేశారని మండిపడ్డారు. కావున అందరం కలిసి దుర్మార్గమైన పాలనను అంతమొందించామన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్ర పునఃనిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్‌లో విద్యాభివృద్ధికి ఏఏ కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని నివేదిక ఇస్తే మీరు ఇచ్చే నివేదికను ముఖ్యమంత్రికి అందించి అమలు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ జగపతిరావు, ఎస్ విజయ్ కుమార్, ప్రతాప్ రెడ్డి, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

**అమర్‌నాథ్ యాత్రలో తప్పిన పెను ప్రమాదం.. ఢీ కొన్న మూడు బస్సు..**

**10 మందికి గాయాలు**

శివయ్య భక్తులు మంచు శివ లింగాన్ని దర్శించుకునేందుకు హర హర మహాదేవ అంటూ సాగుతున్నారు. ఇప్పటివరకూ ప్రశాంతంగా సాగిన ఈ అమర్‌నాథ్ యాత్రలో పెద్ద ప్రమాదం తప్పింది. బస్సులు ఢీ కొని 10మందికి గాయాలయ్యాయి. ఏడు వేల మందికి పైగా అమరనాథ్ యాత్రకు రెండు మార్గాల్లో బయల్దేరారు. %అమర్‌నాథ్ యాత్రలో ప్రమాదం చోటుచేసుకుంది. యాత్రలో మూడు బస్సులు ఒకదానికొకటి ఢీకొనడంతో 10 మందికి పైగా యాత్రికులు గాయపడ్డారు. కుల్గాం జిల్లాలోని ఖుద్వానీ ప్రాంతంలోని టాచ్లూ క్రాసింగ్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గాయపడ్డవారిని ప్రాథమిక చికిత్స అందించి అనంతనాగ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలించారు. యాత్రికులు స్వల్పంగా గాయపడ్డారని, అంతా క్షేమంగా ఉన్నారని వైద్య అధికారులు తెలిపారు. కుల్గాం ప్రమాదంతో తాత్కాలికంగా అంతరాయం కలిగినప్పటికీ తిరిగి యాత్రా కార్యక్రమాలు ప్రారంభమైనట్టు అధికారులు తెలిపారు. ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు వాహనాల మధ్య తగినంత దూరం పాటించి కాన్వాయ్ ప్రోటాకాల్‌ను పాటించాలని అధికారులు సూచించారు.

సత్యమేవ జయతే
సోమవారం 14 జూలై 2025

# వీనాధరి అనే ఒక యువతి కథ

**పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టుపైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవ సాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, చేపట్టిన కార్యం సాధించి తీరాలన్న పట్టుదలతో, అర్ధరాత్రి వేల ఈ స్మశానంలో నువ్వు పడుతున్న శ్రమ చూస్తుంటే, నాకు నిన్ను గురించి ఒక శంక కలుగుతున్నది. అదేమంటే - అసలు నువ్వు సాధించదలచిన కార్యం ఏమిటి? అది నీ శక్తి సామర్థ్యాలకు, ప్రతిభకు, కీర్తి ప్రతిష్ఠలు తెచ్చేదా? లేక నలుగురిలో నిన్ను అవమానమూ, అపహాస్యాలపాలు చేసేదా? ఎందుకంటే, ఎవరూ తమ స్థాయికి మించిన పనులకు పూసుకోరాదని అనుభవజ్ఞులు చెబుతుంటారు. వారి మాటల్లోని వాస్తవాన్ని నిరూపించేందుకు ఉదాహరణగా, వీనాధరి అనే ఒక యువతి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా, విను," అంటూ ఇలా చెప్పా సాగాడు.**



చంద్రశిలా రాజ్యలో రాజయ్యా అనే పేదరైతు ఉండేవాడు. అతడి భార్య కామాక్షి. వాళ్లకు చాలా కాలం గడిచేక, ఒక ఆడపిల్ల పుట్టింది. ఆ శిశువును చూసి అందరూ అద్భుతం చెందారు. ఆ శిశువు కనుముక్కు తీరుతోపాటు శరీరం మేలిని బంగారంతో తులతూగేలా వుంది. అటువంటి అందాలరాశి తన కుమార్తె అయినందుకు రాజయ్య సంతోషించి, ఆమెకు వీణాధరి అని పేరు పెట్టుకున్నాడు.

లా నెలలు, సంవత్సరాలూ గడిచి పోతూ, వీణాధరి పెరిగి పెద్దదవుతున్న కొద్దీ, ఆమె సౌందర్యం మరింత వికసించ సాగింది. అమ్మలక్కలు ఆమెతో, "నీ అద్భుత సౌందర్యం చూసి, ఏ రాజకుమారుదో నిన్ను వివాహమాడుతాడు!" అని హాస్యమాడుతూ వుండేవారు.

ఈ విధంగా వీణాధరి మనస్సులో తన వంటి అందగత్తెకు సరిజోడు ఏ రాజకుమారుదో తప్ప సామాన్యుడు కాదనే అభిప్రాయం బలంగా ముద్రపడిపోయింది.

రాజయ్య మిత్రుడు చంద్రయ్యకు సివుడనే కొడుకున్నాడు. వీణాధరి పుట్టినప్పతినించి చద్రయ్య, రాజయ్యతో, "నీ కూతుర్ని నా కోడలుగా చేసుకుంటాను!" అంటూ ఉండేవాడు.

వీణాధరి, శివుడు యుక్తివయస్కులయ్యారు. ఒకనాడు, వీనాధరితో, "వీణా! నా మనసులోని మాట చెబుతున్నాను. నువ్వంటే నాకు ప్రాణం. నువ్వు ఒప్పుకుంటే మన పల్లి జరిగేలా చేస్తాను," అన్నాడు. అందుకు వెంటనే వీణాధరి, " నిన్ను పెల్లాడాలన్న కోరిక నాకేమాత్రం లేదు." అన్నది.

ఆ మాటకు శివుడు నొచ్చుకుని, "ఇందులో బలవంతం ఏమి లేదు. నేను మాత్రం నిన్ను తప్ప ఎవ్వరిని పెళ్ళాడను." అన్నాడు.

ఆ జవాబుకు వీణాధరి మౌనంగా ఊరుకున్నది. తనవంటి సామాన్యురాలు రాకుమారుడిని వివాహమాడి రాణివాసం చేయడానికి అసాధారణమైన సౌందర్యమే కాక, మంచి వేషభాషలు, నడవడిక కూడా అవసరం అని, ఆమె ఆలోచించింది.

ఇందుకుగాను, కొంత కాలం మహారాణికి పరిచారికగా వుంది, అనుభవం గడించడం అవసరం అనుకుంది.

వీణాధరి స్నేహితురాలిన పద్మదీపిక అనే యువతి, మహారాణి చంద్రావతి వద్ద పరిచారికగా పనిచేస్తున్నది. ఆమె ద్వారా, వీణాధరి మాహారాణి వద్ద పరిచారికగా ఆశ్రయం సంపాదించింది.

2ఒక సారి మహారాణి వద్దకు ఒక చిత్రకారుడు వచ్చి, "మహారాణి! నేనొక చిర్తపటం తయారుచేసి, తమకు కానుకగా తెచ్చాను" అన్నాడు వీణాధరి ఆ చిత్రపటాన్ని అందుకుని, మహారాణికి ఇచ్చింది.

ఆ చిత్రపటంలో అస్తమిస్తున్న సూర్యుడు అద్భుతంగా చిత్రిన్చాబడ్డాడు. ఆ చిత్రంలోని రంగులు మేలవిమ్పుకు ముగ్దురాలైన చంద్రావతి, చిత్రకారుడికి వేయి వరహాలు బహుమతిగా ఇచ్చింది. తర్వాత ఆమె వీనాధరిని దగ్గరికి పిలిచి, "ఎలా వుంది చిత్రపటం?" అని అడిగింది.

అందుకు వీణాధరి, "రోజు చూసే సూర్యుడే గదా! అందులో విసేశామేమున్నది. ఏమైనా, దీనికి వేయి వరహాల బహుమతి చాలా ఎక్కువనుకుంటాను." అని జవాబిచ్చింది.

ఆ మాటకు మహారాణి నవ్వి, "వీణా, భగవంతుడు నీకు అందమైన రూపం ఇచ్చాదేగాని, కళాహృదయం ఇవ్వలేదు. సరే ఇచ్చే బహుమానం మా స్థాయికి తగినట్లున్దాలన్న సంగతి నువ్వేరగావా?" అన్నది.



ఒక రోజు మహారాణి, మహారాజూ తమ మందిరంలో కూర్చుని వుండగా, వీణాధరి వింజామర వీస్తున్నది. అప్పుడు ఒక గూఢచారి అక్కడికి వచ్చి, "మహారాజా! వైదేహిరాజు మన రాజ్యంపై దాడి చేయడానికి సైన్యాన్ని సమాయుత్త పరిచాడు. అది ఏ క్షణాన అయినా జరగవచ్చు" అని చెప్పి వెళ్ళిపోయాడు.

యుద్ధవార్త వినగానే వీణాధరి భయంతో పంపిస్తూ, వింజామర వీచడం మరిచిపోయింది. మహారాణి మాత్రం నిశ్చలంగా ఏదో ఆలోచిస్తూ ఉండిపోయింది. మహారాజు, ఆమెతో, "శక్తిసింహుడు దాడి చేయవచ్చు గాని, అది అకస్మాత్తుగా మాత్రం కాదు. అతడు దాటవలసిన స్వర్ణముఖి నదీ తీరాన మన సైన్యం తగు జాగ్రత్తలోనే వుంది!" అని వీణాధరి కేసి తల తిప్పి చూసి, "అంతః పురంలోని వాళ్ళే యుద్ధవార్త విని ఇంతగా భయపడిపోతే, ఇక సామాన్యులు మాటేమిటి? ధైర్యంగా వుండడం నేర్చుకో." అన్నాడు.

ఒక నాడు రాణి చంద్రావతి వనవిహారానికి బయలుదేరింది. ఆమెతో పాటు పరిచారికలందరూ బయలుదేరారు. అయితే, వీణాధరి మాత్రం శిరోవేదన నెపం పెట్టి తప్పించుకున్నది. అందుకు కారణం – మహారాణి లేనప్పుడు, ఆమె నగలు అలంకరించుకుని, అద్దంలో చూసుకోవాలన్న కోరిక, వీనాదరికి చాలా కాలంగా వున్నది.

మహారాణి వనవిహారానికి వెళ్ళగానే వీణాధరి, ఆమె పట్టువస్త్రాలు, నగలు ధరించి, అద్దం ముంది నిలబడింది.

అంతలో ఒక యువకుడు, అక్కడికి వచ్చాడు. అతడు వీణాధరి సౌందర్యానికి అబ్బురపాటు చెంది, "సుందరీ! ఎవరు నువ్వు?" అని ప్రశ్నించాడు.

సాధారణమైన దుస్తులు ధరించివున్న, ఆ యువకుణ్ణి చూసి వీణాధరి, అతణ్ణి ఆటపట్టిన్చాలనుకుని, "నేను శక్తిపురి రాజ్య యువరాణిని. ఈ రాజ్యం మహారాణి ఆహ్వానం పంపగా విందుకు వచ్చాను" అన్నది హుందాగా. అందుకు యువకుడు, "నేను రాజ్యం యువరాజు విజయదీపుడిని. విద్యాభ్యాసం ముగించుకుని, ఇప్పుడే గురుకులం నుంచి వస్తున్నాను. నీ సౌందర్యం నన్ను దిగ్భ్రాంతుదిని చేసింది. నీకు సమ్మతమైతే, పెద్దల అంగీకారంతో మన వివాహము జరిగేలా చూస్తాను," అన్నాడు.

# మిత్ర లాభం

ఒకరోజు కాకి, ఎలుక, తాబేలు ఆడుకుంటూ ఉండగా.. అక్కడికి ఓ లేడి పరుగున వచ్చింది. దాన్ని చూసి ఎలుక కలుగులోకి, తాబేలు చెరువులోకి, కాకి చెట్టుపైకి వెళ్ళిపోయాయి. ప్రమాదం లేదని నిర్ధారించుకున్నాక తిరిగి వచ్చాయి. 'నువ్వు ఎవరివి? ఇక్కడికి ఎందుకొచ్చావు?' అంటూ ఆ లేడిని అడిగింది మంథరుడు అనే పేరు కలిగిన ఆ తాబేలు. 'నా పేరు చిత్రాంగుడు. నన్నొక వేటగాడు తరిమితే ఇలా వచ్చాను.' అని చెప్పి, తననూ బృందంలో చేర్చుకోమని అడిగింది. లేడి సాధు స్వభావి కాబట్టి దాని స్నేహం ఒప్పుకో



తగ్గదేనంటూ.. 'మాలో ఒకడిగా ఇక్కడే ఉండవచ్చు' అని అంగీకరించింది తాబేలు.

అప్పటి నుంచీ ఆ నలుగురూ స్నేహితులుగా ఉండసాగారు. ఓనాడు బయటికి వెళ్ళిన చిత్రాంగుడు తిరిగి రాలేదు. మంథరుడు ఆందోళన పడసాగాడు. కాకి చిత్రాంగుడి జాడ కోసం వెతుకుతూ వెళ్ళింది. దానికి ఓ చోట వేటగాడి వలలో చిక్కుకున్న లేడి కనిపించింది. ఆ లేడి కాకితో 'ఈ వేటగాడు రాకముందే నేను బయట పడాలి. నువ్వు త్వరగా వెళ్ళి ఎలుకను తీసుకురా. తను ఈ వలను కొరికి నన్ను విడిపించగలదు' అంది. కాకి వెంటనే ఎగిరివెళ్ళి మిగతా మిత్రులతో ఈ సంగతి చెప్పింది. ఎలుకను తీసుకొని వచ్చింది. ఆ ఎలుక చకచకా ఆ వలని ముక్కలుగా కొరికేసింది. చిత్రాంగుడు వల నుండి బయటపడ్డాడు. ముగ్గురూ కలిసి తాామున్న చోటికి బయల్దేరి వస్తుండగా, ఎలుక ఆ లేడిని 'నువ్వెంతో తెలివైన వాడివి. ఆపదలో ఎలా చిక్కుకున్నావు?' అని అడిగింది. 'తెలివైనవాడైనా తెలివి తక్కువ వాడైనా ఎప్పుడు ఏ కర్మ అనుభవించాలో అది అనుభవించక తప్పదు. కానీ సమయానికి మీరు వచ్చి రక్షించారు. మీలాంటి స్నేహితులు ఉండటం నా అదృష్టం' అని చెప్పింది లేడి.

# తెలివి గల కుందేలు, సింహం కథ

ఒక అడవిలో బలమైన సింహం మృగరాజు ఉండేది. దాని ఇష్టం వొచ్చినట్టు వేటాడుతూ జంతువుల్ని తినసాగింది. ఆకలి తో సంబంధం లేకుండా వినోదానికి కూడా వేటాడి, జంతువుల్ని పెద్ద ఎత్తున తినేస్తోంది. జంతువులు ఇది భరించలేక వాటిలో అవే బాగా చర్చించుకుని, అవన్నీ కలిసి కట్టుగా వొచ్చి సింహాన్ని కలిసాయి. "ఏమిటి మూకుమ్మడిగా వొచ్చారు?" గర్జించింది సింహం.


"ఏమీ లేదు మహారాజా ! మీతో ఒక విషయం విన్నవించుకుందామని వచ్చాము. మా సంగతి మీకు తెలిసిందే కదా, మీకు ఎప్పటికైనా ఆహారం కావాల్సిన వాళ్ళం. మీ వేట ప్రతినిత్యం మమ్మల్ని భయభ్రాంతుల్ని చేస్తోంది. అందుకని, మేము ఒక నిర్ణయానికి వొచ్చాము. రోజుకొకరుగా మాలో మే మే మీ ముందుకి వొస్తాము. మీరు వేటాడక్కర్లేదు. ఒక్కరిని తిని తృప్తిపడండి. అనవసరంగా ఎక్కువ జంతువుల్ని చంపకుండా."

ఏమనుకుందో గానీ, సింహం ఈ ఒప్పందానికి సరేనంది. "కానీ ఎప్పుడైనా జంతువుని పంపించక పోతే, నేను మీ అందరిని చంపేస్తాను !" అని బెదిరించింది.

ఒకరోజు కుందేలు వొంతు వొచ్చింది. కుందేలు వలవల ఏడ్చింది. ఎలాగైనా చావు తప్పదు, తెలివిగా ఆలోచించి ఈ ప్రమాదం అందరికీ తప్పిస్తే ఎంత బాగుంటుంది, అని ఆలోచిస్తూ నెమ్మదిగా నడక మొదలెట్టింది. అనుకోకుండా కుందేలు ఒక బావి లోకి తొంగి చూసింది. దాని ప్రతిబింబం నీటిలో కనిపించింది. దాన్ని చూస్తుండగా ఒక మంచి ఉపాయం తట్టింది. కావాలని అక్కడా ఇక్కడా కూర్చుంటూ, ఆలస్యంగా సింహం గుహని చేరింది. అప్పటికే ఆకలితో నక నక లాడుతున్న సింహం కోపంగా, "నువ్వా? నా ఆకలికి నువ్వేమి సరిపోతావ్? పైగా ఇంత ఆలశ్యమా?" అంటూ గర్జించింది. "రాజా! నాతప్పేమీ లేదు ఇందులో. మీ ఆహారంగా నాలుగు కుందేలని పంపించారు మా వాళ్ళు కానీ దారిలో మరో సింహం ఎదురుపడి ,నేనే ఈ అడవికి మృగరాజుని . మరొకళ్ళు ఉండడానికి వీలు లేదని గట్టిగా అదిలించింది. ఎలాగో నేను తప్పించుకుని , మీ దగ్గరికి వొచ్చాను."

అసలే ఆకలితో మండిపోతున్న సింహం గర్జిస్తూ, "ఈ వనంలో నాకు పోటీయా? ఎవరది? ముందు వాడ్ని చంపి గానీ శాంతించను పదా! వాడు ఎక్కడ దాక్కున్నాడో చూపించు, వాడిని నాశనం చేస్తా," అంటూ బయల్దేరింది. "చిత్తం మహా రాజా! ఆ సింహం ఒక కోట లో ఉంది. దయచేయండి నా తో. ఈ రోజు వాడికి మీ చేతిలో చావు తప్పదు ," అన్నట్టు ముందు వేగంగా నడుస్తూ, ఒక బావి దగ్గర ఆగి, అందులోకి చూడమని సైగ చేసింది. అది గట్టిగా గర్జిస్తూ నీటిలో తన నీడని చూసి, తన శత్రువే అనుకుని, ఒక్క దూకులో బావి లో పడి, మునిగి చచ్చిపోయింది. ఆ రోజునించీ సింహం బెడద అందరికీ తప్పినందుకు కుందేలు ని ఎంతో అభినందించాయి జంతువులన్నీ.

**నీతి: ఈ తెలివితో అపాయాన్ని తప్పించుకోవచ్చు .**



సత్యమేవ జయతే



# ఈ ఒక్క హోమంతో శత్రువులపై సులభంగా విజయం సాధించొచ్చు... దుష్ట శక్తుల పీడ కూడా తొలగిపోతుంది...!

హిందూ మతంలో హోమానికి ఎంతో విశిష్టత ఉంది. హోమానికి మతపరమైన సంబంధమే కాదు.. శాస్త్రీయ పరంగా కూడా సంబంధం ఉంది. పురాణాల కాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు హోమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. జాతకాలను నమ్మేవారు.. ప్రతికూల ప్రభావాలు తొలగిపోవాలని కోరుకునేవారంతా, సకాలంలో వర్షాలు కురవాలని హోమాలను నిర్వహిస్తుంటారు. హోమాలలో సుదర్శన హోమానికి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ సుదర్శన హోమం అనేది అగ్నితో కూడిన హిందూ ఆచారం. ఈ హోమంలో పాల్గొన్న వారికి ప్రతికూల ప్రభావం నుంచి విముక్తి లభించడమే కాదు.. శత్రువులపైనా విజయం సాధిస్తారని, దుష్ట శక్తుల పీడ నుంచి విరగడవుతుందని పండితులు చెబుతారు.

అంతేకాదు ఈ హోమం వల్ల మన శరీరం శుద్ధీకరణ జరిగి, శక్తిని, ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. ఇది మన విజయాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ సుదర్శన హోమం మూలం సుదర్శన చక్రానికి రుణపడి ఉంది. అమెజాన్ మొబైల్ ధమాకా ఎ ఇంతకు ముందెప్పుడూ లేనంత తగ్గింపు ధరలతో స్మార్ట్ ఫోన్లు!

పురాణాల ప్రకారం లోకానికి సంరక్షకుడైన విష్ణుమూర్తి చేతిలోని ప్రధాన మానసిక ఆయుధాలలో సుదర్శన చక్రం ఒకటి. లోకంలో ఎదురయ్యే ప్రతికూలతలను తన సుదర్శన చక్రంతో విష్ణువు ముక్కలు చేస్తాడని పెద్దలు చెబుతారు. హిందూ గ్రంథాల ప్రకారం, సుదర్శన చక్రం సూర్య భగవానుడి నుంచి ఉద్భవించింది. ఈ ఆయుధానికి 108 రంపం అంచులు ఉన్నాయని పురాణాల్లో పేర్కొనబడింది. అందుకే సుదర్శన చక్రాన్ని కోటి సూర్యప్రభల శక్తిని కలిగి ఉన్న శక్తింతమైన ఆయుధంగా పేర్కొంటారు.

**సుదర్శన హోమం ఎవరు చేయాలి?**

ఈ సుదర్శన హోమం పురుషులు, స్త్రీలు ఎవరైనా చేయొచ్చు.

ఈ హోమం వల్ల దుష్ట శక్తుల పీడ తొలగిపోతుంది.

బలమైన శత్రువులపై విజయం సాధించొచ్చు.

ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు.

'ఓం నమో భగవతే మహా సుదర్శనాయ దీప్త్రే జ్వాలాపరీతాయ సర్వదిగ్క్షోభనకారాయ బ్రాహ్మణేపర జ్యోతిషే హమ్ పహత్ స్వాహా

**సుదర్శన హోమం వల్ల కలిగే ప్రయోజనాలు..**

ఈ హోమం వల్ల ఐశ్వర్యం, శ్రేయస్సు పొందొచ్చు.

ఇది మనలోని హానికరమైన, విషపూరితమైన శక్తులను శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. సుదర్శన హోమం చేయడం వల్ల మీరు కోరిన కోరికలన్నీ నెరవేరుతాయి. ఈ హోమం వల్ల దీర్ఘకాలిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**సుదర్శన హోమం ఎప్పుడు, ఎక్కడ చేయాలి?**

ఈ సుదర్శన హోమాన్ని ఏకాదశి, ద్వాదశి, పూర్ణిమ రోజున చేయొచ్చు. వారంలోని ఏడు రోజులలో బుధవారం, శనివారాలలో చేయడం వల్ల సుదర్శన హోమం ప్రయోజనాలు పుష్కలంగా లభిస్తాయి. ఈ హోమాన్ని శ్రీ మహా విష్ణు దేవాలయంలో పూజారి ఆధ్వర్యంలో జరగాలి. ఒకవేళ మీ ఇంట్లో జరపాలంటే పండితులను సంప్రదించాలి.

**ఎలా చేయాలంటే..**

సుదర్శన మంత్ర జపం పఠనంతో ఈ హోమం ప్రారంభమవుతుంది.

సుదర్శనాయ నామంతో ప్రారంభమై నారాయణ కృపవ్యూహ తేజశ్చక్రాయ నామంతో ముగిసే సుదర్శన అష్టోత్తరం పారాయణ జరుగుతుంది.

హోమంలో పాల్గొన్న పూజారి మిమ్మల్ని ఆశీర్వదించడానికి దేవతల్ని పిలిచేందుకు సుదర్శన హోమ మహా సంకల్పాన్ని తీసుకుంటాడు.

పూజారి కుంభం, వరుణుడు, లక్ష్మీదేవి, నారాయణుడు, సుదర్శన దేవతలతో సహా అన్ని దేవతలను ఆవాహన చేసి షోడశోపచార ఆరాధన చేస్తారు.

ఆ తర్వాత 108 సార్లు ఆహుతితో చేసిన శ్రీ సుదర్శన షడక్షరితో హోమం ప్రారంభిస్తారు. అన్ని ఆహుతుల తర్వాత హోమం ముగింపు, పూర్ణాహుతి జరుగుతుంది. హోమంలోని భస్మాన్ని నుదుటిపైన ధరించడంతో హోమం ముగుస్తుంది.

**ఈ హోమానికి కావాల్సిన సామాగ్రి..**

సుదర్శన హోమానికి ప్రధానంగా కావాల్సింది సుదర్శన యంత్రం. దీన్ని సుదర్శన మంత్ర జపంతో పూజిస్తారు. హోమం కోసం వెన్న, మూలికలు, కొన్ని చెట్ల కర్రలతో సహా హోమ సామాగ్రి అవసరం. వీటిని శక్తివంతమైన మంత్రోచ్చారణలతో పాటు అగ్నిలో సమర్పించాలి. వీటితో పాటు సుదర్శన భగవానుడికి నైవేద్యాలలో పండ్లు, పువ్వులు, అగర్ బత్తీలు, నైవేద్యం ప్రసాదంగా పెట్టాలి. సుదర్శన యజమాని అయిన విష్ణువు పూజలో తులసి ఆకులు ఉండేలా చూసుకోవాలి. ఈ హోమానికి అయ్యే ఖర్చు అర్చకులు, ఇతర వస్తువులతో పాటు కలిపి మొత్తం రూ.10 వేల వరకు అవుతుంది. ఆయా ఆలయాలను బట్టి అదనపు రుసుం కూడా ఉండొచ్చు.



# అమరనాథ్ గుహల్లో ఇప్పటికీ వీడని మిస్టరీలెన్నో...!



**హిమ గిరుల్లో సంవత్సరంలో కేవలం రెండు మాసాలు మాత్రమే దర్శనమిచ్చే అమరనాథ హిమ లింగం సహజంగా వెలుస్తుందా.. అది సాక్షాత్ శివయ్య స్వరూపమేనా? కైలాస నాథుడు కొలువయ్యాడని నమ్మే అమరనాథ్ యాత్ర గురించి ఇప్పటికీ వీడని మిస్టరీలెన్నో ఉన్నాయి.. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...**

హిందూ మతాన్ని విశ్వసించే వారంతా పరమేశ్వరుడిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. శివయ్యను కొలిచే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక్కసారైనా అమరనాథ్ యాత్ర చేయాలని.. జమ్మూ కాశ్మీర్ హిమాలయాల్లోని అమరనాథ్ గుహల్లో మంచు రూపంలో కొలువైన కైలాసనాథుడిని దర్శించుకోవాలని శివ భక్తులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ వెళ్తారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 17వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. అమరనాథ్ యాత్రకు వెళ్లాలనే ఆసక్తి ఉన్నవారు అమరనాథ్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో లేదా దేశవ్యాప్తంగా ఉండే పలు బ్యాంకు శాఖల్లో తగిన రుసుము చెల్లించి తమ వివరాలను నమోదు చేసుకోవాలి. దక్షిణ కాశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తులో ఉండే అమరనాథ్ క్షేత్రాన్ని దర్శించుకునేందుకు ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఆగస్టు 31వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. అంటే మొత్తం 62 రోజుల పాటు ఈ అమరనాథ్ యాత్ర కొనసాగింది. ఇదిలా ఉండగా అమరనాథ్ యాత్ర గురించి ఇప్పటికీ అంతుచిక్కని రహస్యాలెన్నో అలానే ఉండిపోయాయి. ఎంత టెక్నాలజీ పెరిగినా.. వాటి గురించి తెలుసుకునేందుకు ఎంత ప్రయత్నించినా ఎవ్వరికీ సాధ్యపడలే. ఈ సందర్భంగా అమరనాథ్ యాత్ర గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**అప్పటి పావురాలు ఇప్పటికీ సజీవంగా..**

హిందూ పురాణాల ప్రకారం, కైలాసనాథుడు అమరనాథ్ గుహలోనే పార్వతీ దేవికి 'అమరత్వం' మంత్రాన్ని వివరించాడు. పరమేశ్వరుడు పార్వతీదేవికి అమరత్వం గురించి వివరించే సమయంలో ఆ గుహలో రెండు పావురాలు కూడా ఆ మంత్రాన్ని విన్నాయి. అందుకే ఈ జంట పావురాలు ఇప్పటికీ అదే గుహలో సజీవంగా ఉన్నాయి. శివయ్య చెప్పే 'అమరత్వం' రహస్యం విన్న వారికి మరణం అనేది ఎప్పటికీ సంభవించదు. పరమేశ్వరుడు మూడో కన్ను తెరవడం వల్ల ఏర్పడిన అగ్ని వల్ల ఈ గుహ ఏర్పడిందని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ ఉండే శివలింగం సహజంగానే పెరుగుతుంది. అందుకే ఈ లింగాన్ని 'స్వయంభూ లింగం' అని అంటారు. పరమేశ్వరుడు భూమి, నీరు, గాలి, నిప్పు, ఆకాశం అనే పంచ భూతాలను ఇక్కడే వదిలిపెట్టారని, అందుకే ఈ ప్రాంతాన్ని 'పంచతరణి' అని కూడా పిలుస్తారని స్థల పురాణంలో ప్రస్తావించబడింది. పరమశివుడు అమరనాథ్ గుహలో జలరూపంలో దర్శనమిస్తాడని భక్తులు నమ్ముతారు. ఈ హిమ లింగాన్ని దర్శించుకునేందుకు ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు విచ్చేస్తారు.

**ఇప్పటికీ మిస్టరీనే..**

అమరనాథ్ గుహకు చేరుకునే ఆరు కిలోమీటర్ల దూరంలో ఐదు ప్రాంతాలను పంచభూతాల పేర్లతో పిలుస్తారు. అమరనాథ్ వద్ద ప్రవేశించే పంచ(ఐదు) నదులు... శివయ్య జటాజూటం నుంచి ప్రవహించాయని నమ్ముతారు. అమరనాథ్ గుహలోని శివ లింగం దగ్గర నుంచి ఎప్పుడూ నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. ఈ నీరు ఎక్కడి నుంచి ప్రారంభమవుతుంది... ఎలా వస్తుందనేది ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయింది. ఈ అమరనాథ్ గుహ సుమారు 5 వేల సంవ్సరాల కంటే పురాతనమైనది.

**ఎలా చేరుకోవాలంటే..**

అమరనాథ్ గుహ సాగర మట్టానికి సుమారు 3,800 మీటర్ల ఎత్తులో ఉంటుంది. జమ్మూ నగరానికి 178 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రైలు లేదా బస్సుల్లో వచ్చేవారు జమ్మూలో దిగి బస్సు లేదా క్యాబ్ ద్వారా 373 కిలోమీటర్ల దూరంలో ఉన్న బల్తాల్ లేదా 260 కిలోమీటర్ల దూరంలో ఉన్న పహల్గామ్‌కు చేరుకోవాలి. బల్తాల్ నుంచి అమరనాథ్ చేరుకునేందుకు ఒకట్రెండు రోజులు ట్రెక్కింగ్ చేయాల్సి ఉంటుంది. పహల్గామ్ వెళ్లాలంటే దాదాపు 36 నుంచి 48 కిలోమీటర్ల వరకు ట్రెక్కింగ్ చేయాలి. ఈ మార్గంలో ట్రెక్కింగుకు సుమారు 3 నుంచి 5 రోజుల సమయం పడుతుంది.

# అక్కడ కొలువైన అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఎందుకో తెలుసా...

**సాధారణంగా మనం ఏ గుడికి వెళ్లినా దేవుడి విగ్రహాలు దర్శనమిస్తుంటాయి. ఆ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం కనిపిస్తుంది. కానీ విశాఖ జిల్లాలోని ఆ గుడిలో మాత్రం అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఇంతకీ అక్కడ అమ్మవారికి శిరస్సు ఎందుకు ఉండదు.. అందుకు గల కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం... మనలో ఎవరైనా గుడికి వెళ్తే ఎవరైనా కొబ్బరికాయ కొట్టడం, పండ్లను, పువ్వులను, చీరలను, పట్టు బట్టలను, నైవేద్యాల వంటి వాటిని సమర్పించడం చూస్తూ ఉంటాం. అలాగే ప్రతి ఆలయంలోనూ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం ఉంటుంది. కానీ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లాలో మాత్రం కొలువైన అమ్మవారి విగ్రహానికి శిరస్సు అనేదే ఉండదు. ఆ స్థానంలో ఓంకారం అనే రూపంలో దర్శనమిస్తుంది. విచిత్రం ఏంటంటే.. ఈ ఆలయంలో కొలువైన అమ్మవారి పాదాల దగ్గర శిరస్సు ఉంటుంది.**

ఈ అమ్మవారికి కేవలం బిందెడు పసుపు నీళ్లను సమర్పించుకుంటే చాలు.. భక్తుల కోరికలన్నీ తీర్చేస్తుందని చాలా మంది నమ్ముతారు. ఈ సందర్భంగా అంతటి విశిష్టత ఉన్న శ్రీ ఎరుకుమాంబ ఆలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడుంది.. ఈ అమ్మవారి ప్రత్యేకతలేంటి.. ఇక్కడ అమ్మవారి శిరస్సు ఎందుకని పాదాల దగ్గర ఉంటుంది.. ఈ అమ్మవారికి పసుపు నీళ్లను మాత్రమే ఎందుకు సమర్పిస్తారనే పూర్తి విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

హిందూ పురాణాల ప్రకారం, అమ్మలగన్న అమ్మ ఆది పరాశక్తిగా పరిగణిస్తారు. అమ్మవారికి అనేక రూపాలున్నాయి. అమ్మవారు ఒక్కో గ్రామంలో ఒక్కో రూపంలో కొలువై ఉంటారు. అంతేకాదు అమ్మవారు కొన్ని ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసి భక్తుల కోరికలను తీరుస్తూ మనకు దర్శన భాగ్యం కలిగిస్తారు. అలాంటి అమ్మవారిలో ఒకరే విశాఖపట్నం జిల్లా అక్కయ్యపాలెం సమీపంలోని దొండపర్తిలో వెలసిన శ్రీ ఎరుకుమాంబ అమ్మవారు. ఈ అమ్మవారు మూడో శతాబ్దంలో వెలిసినట్లు పెద్దలు చెబుతారు. కేవలం విశాఖ వాసులకే కాకుండా ఉత్తరాంధ్రలోనే ఈ అమ్మవారిని సత్యం చెప్పే తల్లిగా శ్రీ ఎరుకుమాంబను కొలుస్తారు.

**మే నెలలో పుట్టిన వ్యక్తులు మొండిగా ఉంటారా?**

**వీరి లక్షణాలు ఎంత విభిన్నంగా ఉంటాయో చూడండి...**


**గౌరీ స్వరూపంగా..**

ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారి వెనుక భాగంలో శ్రీ చక్రం ఉందని భక్తులు చెబుతారు. ఈ అమ్మవారిని గౌరీ స్వరూపంగా భావిస్తారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్ పక్కనే ఉన్న వైర్‌లెస్ కాలనీలో ఎరుకుమాంబ అమ్మవారు పూజలందుకునే వారని స్థానికులు చెబుతున్నారు. అయితే రైల్వేస్టేషన్ నిర్మాణ సమయంలో ఆ గ్రామాన్ని వదిలి అందరూ వెళ్లిపోయారు. ఆ సమయంలో అమ్మవారిని గ్రామస్తులందరూ అక్కడే వదిలేసి వచ్చారు. అయితే భక్తులు ఎక్కడ ఉంటారో.. తాను అక్కడే ఉంటానని అమ్మవారికి కొందరికి కలలో కనిపించి చెప్పారని స్థానికులు చెబుతుంటారు.

**శిరస్సు ఎందుకు ఉండదంటే..**

స్థానికులు తెలిపిన వివరాలు, స్థల పురాణం ప్రకారం.. గౌరీ స్వరూపమైన ఈ అమ్మవారి విగ్రహాన్ని ఎద్దులబండి మీద ఉంచి తీసుకొస్తున్నప్పుడు.. అది ఆగిన చోట అమ్మవారికి ఆలయం కట్టాలని అప్పటి పెద్దలు నిర్ణయించుకున్నారట. ఆ సమయంలోనే అమ్మవారి విగ్రహం నుంచి శిరస్సు వేరు పడిందట. అలా వేరు పడిన శిరస్సు అతికించేందుకు ప్రయత్నించినా అస్సలు సాధ్యపడలేదట. ఆ సమయంలో భక్తులు అమ్మవారిని వేడుకొంటుండగా.. తన కాళ్ల దగ్గరే శిరస్సు పెట్టి.. కంఠం దగ్గర పసుపు నీళ్లు పోస్తే చాలు చల్లని దీవెనలు అందిస్తానని ఎరుకుమాంబ అమ్మవారు భక్తులకు చెప్పారట. అప్పటి నుంచి ఆ గుడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ బిందెడు నీళ్లను సమర్పించుకుంటూ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు.

కలియుగంలో ప్రజల సంక్షేమాన్ని కోరుతూ వెలసిన దేవతల్లో ఎరుకుమాంబ ఒకరు. ఈ అమ్మవారికి బుధవారం రోజున పవిత్రమైన పసుపు నీళ్లను ఎవరైతే సమర్పిస్తారో.. వారి కోరిన కోరికలన్నీ కచ్చితంగా తీరుతాయని నమ్ముతారు. అందుకే ఉత్తరాంధ్రతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారికి స్నానోత్సవ వేడుకలలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారు. అంతేకాదు వివాహ సమస్యలతో ఇబ్బంది పడే వారు కళ్యాణ యోగం పొందుతారని చాలా మంది నమ్ముతారు.



# గుడిలో తీర్థం ఎలా తీసుకోవాలి...

**తీర్థాన్ని తీసుకునేటప్పుడు ఎలాంటి నియమాలను పాటించాలంటే... తీర్థం తీసుకునే పద్ధతులు..**

**తీర్థాన్ని తీసుకున్నాక తలకు చేత్తో రాయకండి.. తీర్థం తీసుకునే వేళ ఈ తప్పులు చేయకండి..**



హిందూ మత విశ్వాసాల ప్రకారం, భగవంతుడిని ఆరాధించడం పూర్తయిన తర్వాత తీర్థం తీసుకోవడాన్ని పుణ్య కార్యంగా భావిస్తారు. అందుకే ఏ గుడికి వెళ్లినా ప్రతి ఒక్కరూ పండితుల నుంచి పవిత్ర జలాన్నీ స్వీకరిస్తారు. ఈ తీర్థాన్ని హస్త గోకర్ణ ముద్ర వేసి తీసుకుంటూ ఉంటారు. ఈ ముద్రలో బొటనవేలు చూపుడువేలిని నియంత్రిస్తుంది. చివరి మూడు వేళ్లు మాత్రమే ముందుకు సాగుతాయి. ఈ ముద్రలో భక్తులందరూ భగవంతుని పవిత్ర జలాన్ని తీసుకుని నోటిలో వేసుకోవాలి. తీర్థం తీసుకునేటప్పుడు కొద్దిగానే తీసుకోవాలి. ఈ సందర్భంగా తీర్థాన్ని ఇలాగే ఎందుకు తీసుకోవాలి.. ఆలయంలో తీర్థం తీసుకునే విధానాలు.. తీర్థానికి ఉన్న ప్రాముఖ్యతలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...

**తీర్థాన్ని ఎన్నిసార్లు తీసుకోవాలి..**

హిందూ గ్రంథాల ప్రకారం, ఇంట్లో అయినా, ఆలయంలో అయినా పూజ చేసిన తర్వాతే తీర్థాన్ని తీసుకోవాలి. ఇంట్లో అన్నం తినే అవకాశం లేనివారు మూడుసార్లు తీర్థం చేసుకోవాలి. అదే గుడికి వెళ్లినప్పుడు ఒకసారి మాత్రమే తీర్థాన్ని తీసుకోవాలి. ఏకాదశి రోజున ఉపవాసం ఉండే భక్తులందరూ, ఉపవాసం తర్వాతి రోజు సూర్యోదయం వేళ మరోసారి తీర్థం తీసుకోవాలి. అప్పుడే మీ ఉపవాసం ముగింపును సూచిస్తుంది. మీ ఇంట్లో సత్యనారాయణ వ్రతం జరుగుతున్న సమయంలో, ఉదయం పూజ చేసిన వెంటనే పవిత్ర జలాన్ని తీసుకోరాదు. అయితే మహాపూజ లేదా శ్రాద్ధం తర్వాత, సత్యనారాయణ కథ వినడానికి ముందు తీర్థ జలాన్ని తీసుకోవాలి. తీర్థాలలో నాలుగు రకాలుంటాయి. అందులో మొదటి జల తీర్థం.. రెండోది కషాయ తీర్థం.. మూడోది పంచామృత తీర్థం, నాలుగో పానక తీర్థం.. వీటితో పాటు తులసి తీర్థం, బిల్వ తీర్థం, పచ్చకర్పూర తీర్థాలను ప్రత్యేక సందర్భాల్లో పంచుతారు. వీటిని సేవించడం వల్ల మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది. జల తీర్థం తీసుకుంటే అకస్మాత్తుగా మరణం సంభవించకుండా, అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు సకల పాపాలన్నీ తొలగిపోతాయి. మీ వ్యక్తిగత జీవితంలో శుభ ఫలితాలొస్తాయి. కషాయ తీర్థాన్ని ఎక్కువగా రాత్రి పూజ పూజ చేసిన తర్వాత భక్తులకు పంచుతారు. ఈ తీర్థాన్ని స్వీకరించిన వారికి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు ఉండవు. పంచామృత అభిషేకం చేసిన తీర్థం స్వీకరించడం వల్ల మనం చేసే ప్రయత్నాలన్నీ విజయవంతంగా పూర్తవుతాయి. చివరగా పానక తీర్థం స్వీకరించడం వల్ల అన్ని రంగాల్లో విజయం సాధిస్తారు. ఈ తీర్థాన్ని నరసింహ స్వామి ఆలయాల్లో ఎక్కువగా పంచుతారు.

మనలో చాలా మంది కుడి చేత్తో తీర్థం తీసుకున్న వెంటనే.. ఆ చేతిని తలపై రాసుకుంటూ ఉంటారు. అయితే అలా ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు. ఎందుకంటే తలపై బ్రహ్మదేవుడు ఉంటాడు. మన ఎంగిలి చేతిని బ్రహ్మకు అర్పించిన వారవుతాం. అలాగే తీర్థం తాగేటప్పుడు శబ్దం రాకుండా చూసుకోవాలి.